నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 3, మే 2026 16 పేజీలు


# రియాక్టర్ల రౌద్రం

- క్షణాల్లో చెల్లాచెదురవుతున్న బతుకులు!
- మరోసారి బయటపడ్డ భద్రత డొల్లతనం
- పేలుతున్న రియాక్టర్లు.. సజీవ దహనం అవుతున్న కార్మికులు
- చోద్యం చూస్తున్న అధికారులు..
- రోడ్డున పడుతున్న కార్మికుల కుటుంబాలు
- లాభాల దాహం.. ప్రాణాలపై నరమేధం!.. ఆగని మరణ ఘోష!

యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లాలో పరిశ్రమల భద్రత మరోసారి తీవ్ర అనుమానాల మధ్య నిలిచింది. వరుసగా చోటుచేసుకుంటున్న పేలుళ్లు, అగ్నిప్రమాదాలు కార్మికుల ప్రాణాలను బలితీసుకుంటూ భయానక పరిస్థితిని సృష్టిస్తున్నాయి. పోచంపల్లి, చౌటుప్పల్, బీబీనగర్, మోటకొండూర్, యాదగిరిగుట్ట, బొమ్మలరామారం మండలాల్లో పనిచేస్తున్న కెమికల్ ఫ్యాక్టరీలు ప్రమాదాల కేంద్రాలుగా మారుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.



2లో




# సరేండరా... సరంజామానా..?

- పిఆర్ అండ్ ఆర్డీలో వింత పోకడ
- స్వలాభం కోసం చక్రం తిప్పుతున్న ద్వితీయ శ్రేణి ఉద్యోగులు
- తానా అంటే తందానే అంటున్న మండల అధికారులు..
- విధివిధానాల పక్కనబెట్టి ఇష్టారాజ్యంగా నిర్ణయాలు
- చెప్పుడు మాటలకే అధికారుల ప్రాధాన్యం.. ఉన్నతాధికారుల జోక్యం కోరుతున్న ఉద్యోగులు

సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త : ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, రెగ్యులర్ ఉద్యోగాల నోటిఫికేషన్ జారీ చేసే క్రమంలో విధివిధానాలు ప్రభుత్వం ముందు గానే నిర్దేశిస్తుంది. అలాంటి విధివిధానాలను పట్టించుకోకుండా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి నుంచిపై స్థాయి వరకు ఉద్యోగుల విషయంలో మండల అధికారులు తమ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటూ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది.

2లో




## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే

# ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని "న్యాక్" (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్)లో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం నిరుద్యోగ యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య అతిపెద్ద సమస్యగా ఉందని, అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదివిన చదువుకు ఉద్యోగం ఇచ్చే విధంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది, అందులో భాగంగా అన్ని జిల్లాలలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వాలని ఆయన కంపెనీలతో కోరారు.

## నోష్ రియాక్టర్ పేలుడు.. యాజమాన్యం, ప్రభుత్వ నిర్లక్ష్య హత్య

### సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి నారాయణ




చిట్యాల రూరల్, ప్రభాతవార్త : చిట్యాల మండలం బొంగోనిచెర్వు పరిధిలోని నోష్ రసాయన ల్యాబ్లో జరిగిన రియాక్టర్ పేలుడు ఘటనలో ఒక కార్మికుడు మృతి చెందగా, మరో ఏడుగురు గాయపడిన నేపథ్యంలో యాజమాన్యం భద్రతా చర్యలను పట్టించుకోకపోవడం, ప్రభుత్వం పర్యవేక్షణలో విఫలం కావడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని, దీనిని యాజమాన్యం, ప్రభుత్వ నిర్లక్ష్య హత్యగా పరిగణించాలని సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్రంగా డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన ప్రమాదంలో రియాక్టర్ పేలిన ప్రొడక్షన్ బ్లాక్3ను నారాయణ శనివారం పరిశీలించారు.

2లో

## నోష్ ల్యాబ్స్ ప్రమాదం... మృతుడి కుటుంబానికి కోటిన్నర పరిహారం



2లో

# సరేండరా... సరంజామానా..?

పిఆర్ అండ్ ఆర్డీలో వింత పొకడ.

స్వలాభం కోసం చక్రం తిప్పుతున్న ద్వితీయ శ్రేణి ఉద్యోగులు.

తానా అంటే తందానే అంటున్న మండల అధికారులు..

విధివిధానాల పక్కనబెట్టి ఇష్టారాజ్యంగా నిర్ణయాలు.

చెప్పుడు మాటలకే అధికారుల ప్రాధాన్యం.

ఉన్నతాధికారుల జోక్యం కోరుతున్న ఉద్యోగులు.

**సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త :** ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, రెగ్యులర్ ఉద్యోగాల నోటిఫికేషన్ జారీ చేసే క్రమంలో విధివిధానాలు ప్రభుత్వం ముందుగానే నిర్దేశిస్తుంది. అలాంటి విధివిధానాలను పట్టించుకోకుండా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు ఉద్యోగుల విషయంలో మండల అధికారులు తమ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటూ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం గమనార్హం. ప్రస్తుతం వేసవి తాపం విలయతాండవం చేస్తున్నప్పటికీ మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఇబ్బందులకు గురి చేయడం శోచనీయమని ఆ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు పేర్కొంటున్నారు. పలు మండలాల్లో ద్వితీయ శ్రేణి ఉద్యోగులు ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్టుగా వ్యవహరిస్తూ ఆయా మండలాలను ఏలుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. వారు మండల స్థాయి అధికారులను బుట్టలో వేసుకుని కిందిస్థాయి సిబ్బందిని నానా అవస్థలకు గురి చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో మోతె మండలంలోని ఒక టెక్నికల్ అసిస్టెంట్ ను, ఇన్చార్జి ఈసీగా పనిచేస్తున్న ఉద్యోగి మాటలకు ప్రభావితమై మండల అధికారి డీఆర్డీఏ కార్యాలయానికి సరెండర్ చేయడం విస్మయానికి గురిచేస్తోంది. తదనంతరం జిల్లాలోని ఆత్మకూరు మండలంలో పనిచేస్తున్న మరొక టెక్నికల్ అసిస్టెంట్‌ను ఎలాంటి కారణం లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా సరెండర్ చేసి సుమారు నెలరోజుల పాటు నానా ఇబ్బందులకు గురి చేయడం ఆ ఉద్యోగుల పైశాచికత్వానికి నిదర్శనమని పలువురు పేర్కొంటున్నారు. ఇదంతా చూస్తుంటే నిజంగా సరెండర్ చేస్తున్నారా, లేక ఏమైనా సరంజామా కోసం తాపత్రయపడుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని మండలాల్లో మహిళా ఉద్యోగులకు ఆకర్షితులై పురుష ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పలువురు ఆ శాఖలో పనిచేస్తున్న వారు వాపోతున్నారు. ఇలాంటి వింత పోకడలు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో విచ్చలవిడిగా నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే మండల స్థాయి అధికారులు ద్వితీయ శ్రేణి ఉద్యోగులు చెప్పిన విషయాలను పరిగణలోకి తీసుకుని, తానే అంటే తందానే అన్న చందాన విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా గ్రామీణ అభివృద్ధి శాఖకు ఇతర శాఖ నుంచి వచ్చిన ఓ దత్తపుత్రుడు ఇలాంటి అంశాలను తనకు అనుగుణంగా మలుచుకుని వసూళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా పై అధికారులు ద్వితీయ శ్రేణి ఉద్యోగుల చెప్పుడు మాటలు వినకుండా నిజానిజాలు తెలుసుకుని వ్యవహరించినట్లయితే అన్ని రంగాలలో సూర్యాపేట జిల్లా పురోగతి మరింత మెరుగ్గా ఉండేదని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు కోరుకుంటున్నారు.




# రియాక్టర్ల రౌద్రం..

క్షణాల్లో చెల్లాచెదురవుతున్న బతుకులు!

మరోసారి బయటపడ్డ భద్రత డొల్లతనం

పేలుతున్న రియాక్టర్లు.. సజీవ దహనం అవుతున్న కార్మికులు

చోద్యం చూస్తున్న అధికారులు.. రోడ్డున పడుతున్న కార్మికుల కుటుంబాలు

లాభాల దాహం.. ప్రాణాలపై నరమేధం!.. ఆగని మరణ ఘోష!

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో పరిశ్రమల భద్రత మరోసారి తీవ్ర అనుమానాల మధ్య నిలిచింది. వరుసగా చోటుచేసుకుంటున్న పేలుళ్లు, అగ్నిప్రమాదాలు కార్మికుల ప్రాణాలను బలితీసుకుంటూ భయానక పరిస్థితిని సృష్టిస్తున్నాయి. పోచంపల్లి, చౌటుప్పల్, బీబీనగర్, మోటకొండూర్, యాదగిరిగుట్ట, బొమ్మలరామారం మండలాల్లో పనిచేస్తున్న కెమికల్ ఫ్యాక్టరీలు ప్రమాదాల కేంద్రాలుగా మారుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవలి ఘటనల్లో రియాక్టర్లు పేలిపోవడం, రసాయనాలు లీక్ అవడం, అగ్నిప్రమాదాలు సంభవించడం తరచూ జరుగుతుండగా, పలువురు కార్మికులు సజీవ దహనం కావడం, మరికొందరు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందడం జరిగింది. ప్రతి ప్రమాదం తర్వాత తాత్కాలిక స్పందన తప్ప మూల కారణాలపై చర్యలు లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

### కాగితాలలోనే భద్రత ప్రమాణాలు...

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగిన రక్షణ పరికరాలు లేకుండా ప్రమాదకర పరిస్థితుల్లో పని చేయాల్సి వస్తోందని, అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన అగ్ని నియంత్రణ పరికరాలు పనిచేయని స్థితిలో ఉన్నాయని ఆరోపిస్తున్నారు. రాత్రి షిఫ్టుల్లో భద్రత మరింత బలహీనంగా ఉందని చెబుతున్నారు. ప్రీమియర్ ఎక్స్‌ప్లోజింగ్ కంపెనీతో పాటు ఇతర యూనిట్లలో పాత యంత్రాలు, నిర్వహణ లోపాలు, సరైన శిక్షణ లేకపోవడం వంటి కారణాలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. నిబంధనలు ఉల్లంఘించినా యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోకపోవడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మార్చుతోంది. ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే అధికారులు స్పందించడం, ముందస్తు తనిఖీలు లేకపోవడం ప్రధాన లోపంగా నిలుస్తోంది. భద్రతా ఆడిట్‌లు క్రమం తప్పకుండా నిర్వహించకపోవడం, గుర్తించినలోపాలనుసరిదిద్దించకపోవడం వల్లే ప్రమాదాలు పునరావృతమవుతున్నాయని తెలుస్తోంది. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడుతున్నాయి. కుటుంబ పోషకుడు మృతి చెందడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోవడం, మహిళలు ఉపాధి కోసం ఇబ్బందులు పడడం వంటి పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రకటించే పరిహారం తాత్కాలిక ఉపశమనమే తప్ప శాశ్వత భరోసా ఇవ్వలేకపోతోందని బాధితులు వాపోతున్నారు. ఇక పరిశ్రమల పరిసరాల్లో నివసించే ప్రజల్లో భయాందోళనలు పెరుగుతున్నాయి. ఎప్పుడైనా ప్రమాదం సంభవించవచ్చనే ఆందోళనతో జీవిస్తున్నారు. గాలి, నీటి కాలుష్యం పెరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో పరిశ్రమల భద్రతపై సమగ్ర విచారణ జరిపి, అన్ని కెమికల్ యూనిట్లపై కట్టుదిట్టమైన భద్రతా ఆడిట్ నిర్వహించాలని ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రమాదాలకు కారణమైన యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కార్మికుల ప్రాణాలను కాపాడటం ప్రభుత్వానికి, పరిశ్రమల యాజమాన్యాలకు ఉన్న ప్రాథమిక బాధ్యత. వరుస ప్రమాదాలు జరుగుతున్నా నిర్లక్ష్యం కొనసాగితే మరిన్ని ప్రాణాలు బలికావాల్సి వస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది జిల్లావాసుల ఎదురు చూపుగా మారింది.

### నిండు ప్రాణాలు గాలిలో కలిసిన కొన్ని సంఘటనలు..

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల పరిధిలో ఫిబ్రవరి నెలలో బృందావన్ కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన భారీ రియాక్టర్ పేలడంతో భూమి కనిపించింది. ఆ రాత్రి జీవనం గడపాల్సిన దుస్థితి నెలకొన్నది. శుక్రవారం చిట్యాల మండలంలోని నోష్ ఫార్మా ల్యాబ్ లో రియాక్టర్ పేలి ఓ కార్మికుడు మృతి చెందారు. యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో రియాక్టర్ పేలి ఏప్రిల్ 19న మిరియాల క్రాంతి కుమార్ అనే కార్మికులు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఫిబ్రవరి 2026న పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెంలోని వి. జె సాయి కెమికల్ ఫ్యాక్టరీ లో భారీ పేలుడు సంభవించి దార పవన్ అనే కార్మికుడు సజీవ దహనం అయ్యారు. తృటిలో అనేకమంది కార్మికులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. గతంలో చిట్యాల మండలంలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలి ఒక కార్మికుడు సజీవ దహనం అయ్యారు. జనవరి 4, 2025న యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులోని ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో రియాక్టర్ పేలి ఒక కార్మికులని నిండు ప్రాణాలు అక్కడికక్కడే కోల్పోయారు. ఈ సంఘటనలో మరి కొంతమంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు .30ఏప్రిల్ 2025న మోటకొండూరు మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలోని ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో రియాక్టర్ పేలి ముగ్గురు కార్మికులు నిండు ప్రాణాలు కోల్పోవడంతో పాటు మరో ఎనిమిది మంది కార్మికు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో కల్వాల నరేష్ ,జి సందీప్, సిహెచ్ దేవి చరన్ అనే కార్మికులు పేలుడు దాటికి శరీర భాగాలు గుర్తుపట్టలేని విధంగా ఛిద్రం అయ్యి పడ్డాయి. కెమికల్ ఫ్యాక్టరీలో జరిగే పేలుళ్లకు ఈ సంఘటనలో ఉదాహరణకు కొన్ని మచ్చుతునకలు మాత్రమే.





# నోష్ రియాక్టర్ పేలుడు.. యాజమాన్యం, ప్రభుత్వ నిర్లక్ష్య హత్య

సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి నారాయణ

**చిట్యాల రూరల్, మే 02, ప్రభాతవార్త :** చిట్యాల మండలం బొంగోనిచెర్వు పరిధిలోని నోష్ రసాయన ల్యాబ్‌లో జరిగిన రియాక్టర్ పేలుడు ఘటనలో ఒక కార్మికుడు మృతి చెందగా, మరో ఏడుగురు గాయపడిన నేపథ్యంలో యాజమాన్యం భద్రతా చర్యలను పట్టించుకోకపోవడం, ప్రభుత్వం పర్యవేక్షణలో విఫలం కావడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని, దీనిని యాజమాన్యం, ప్రభుత్వ నిర్లక్ష్య హత్యగా పరిగణించాలని సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్రంగా డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన ప్రమాదంలో రియాక్టర్ పేలిన ప్రొడక్షన్ బ్లాక్3ను నారాయణ శనివారం పరిశీలించారు. ఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును, గాయపడిన కార్మికుల వివరాలను కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో ఒకసారి ప్రమాదం జరిగిన తరువాత కూడా తగిన చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. టెక్నికల్ లోపమా, యాజమాన్య నిర్లక్ష్యమా, లేక నిపుణుల సలహాలు తీసుకోకపోవడమా అన్న అంశాలు విచారణలో తేలాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఈ ప్రమాదం ముమ్మాటికీ నిర్లక్ష్యం వల్లే జరిగిందని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు సరైన రక్షణ పరికరాలు అందించకపోవడం యాజమాన్యం నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందన్నారు. ప్రొడక్షన్ బ్లాక్‌లో పనిచేసే పది మందిలో కేవలం ముగ్గురికే సేఫ్టీ డ్రెస్సులు ఇవ్వడం వల్లే ఎక్కువ మంది గాయపడినట్లు తెలుస్తోందని తెలిపారు. అందరికీ భద్రతా పరికరాలు ఉంటే ప్రమాద తీవ్రత తగ్గి ఉండేదన్నారు. గత 23 రోజుల క్రితం ఇదే పరిశ్రమలో ప్రమాదం జరిగినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. యాజమాన్యం బాధ్యత వహించాల్సిందేనని, లేబర్ డిపార్ట్‌మెంట్, సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే పరిశ్రమలు నిబంధనలు పాటించకుండా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే కార్మికులు పరిశ్రమల్లో బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, కేవలం నష్టపరిహారం ప్రకటించడం సరిపోదని అన్నారు. వెంటనే పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలకు లాభాలే ముఖ్యమై, ప్రమాదాల సమయంలో కార్మికులు ప్రాణాలు కోల్పోతే ఎక్స్‌గ్రేషియా ఇచ్చి తప్పించుకోవడం సరైన విధానం కాదని అన్నారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి, గాయపడిన వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, నాయకులు జిల్లా యాదయ్య, జిల్లా లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# నోష్ ల్యాబ్స్ ప్రమాదం... మృతుడి కుటుంబానికి కోటిన్నర పరిహారం


బొడ్డు బాలకృష్ణ గౌడ్ (32) (మృతుడి ఫైల్ ఫోటో)

**చిట్యాల రూరల్, మే 02, ప్రభాతవార్త :** చిట్యాల మండలం బొంగోనిచెర్వు గ్రామ పంచాయతీ పరిధిలోని నోష్ రసాయన ల్యాబ్స్‌లో శుక్రవారం చోటుచేసుకున్న రియాక్టర్ పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన చిన్న కాపర్తి గ్రామానికి చెందిన బొడ్డు బాలకృష్ణ గౌడ్ (32) కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యం రూ.1.50 కోట్ల నష్టపరిహారం ఇవ్వడానికి కుటుంబ సభ్యులతో ఒప్పందం కుదుర్చు కున్నట్లు తెలిసింది. ప్రమాదంలో కార్మికుడు ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో యాజమాన్యం ముందుకు వచ్చి బాధిత కుటుంబంతో చర్చలు జరిపి పరిహారంపై అంగీకారం తెలిపి నట్లు తెలిసింది. అయితే ఘటనకు గల కారణాలు, భద్రతా ప్రమాణాల అమలు వంటి అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పరిశ్రమలో భద్రతా లోపాలే ప్రమాదానికి కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్న నేప థ్యంలో సంబంధిత అధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి ప్రమా దాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గంజాయితో పట్టుబడ్డ ఐదుగురు

### ఒరిస్సా టు నల్గొండ వయా ఏపీ గంజాయి గుట్టు రట్టు చేసిన నల్గొండ పోలీసులు

### 5కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, 5సెల్ ఫోన్‌లు సీజ్

### 5 గురు అరెస్టు, పరారీలో మరో అరుగురు

### నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాత వార్త మే2,** చిన్నతనం నుంచే మత్తు పదార్థాలకు అలవాటుపడి అవి కొనుగోలు చేయడానికి దొంగతనాలకు పాల్పడుతూ ఆంధ్ర ఒరిస్సా బార్డర్ లో మాదక ద్రవ్యాలు కొనుగోలు చేసి నల్గొండ లో విక్రయిస్తున్న ముఠా సభ్యులను నల్గొండ టు టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్ శనివారం జిల్లా పోలీసు కేంద్రం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఎస్ ఐ సైదులు తన సిబ్బంది తో అక్కడికి చేరుకునేసరికి అక్కడి వారు పారిపోతుండగా వారిలో కొందరిని పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు తో పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేశారు. ఈ విచారణలో నల్లగొండ పట్టణంలోని శ్రీ రాంనగర్ కాలనీకి చెందిన కోరేపల్లి అభినవ్ తన చిన్నతనం నుండే పట్టణంలోని తన స్నేహితుల తో కలిసి గంజాయి తాగడం, మద్యం సేవించడం అలవాటు చేసుకున్నాడు. మద్యం, మత్తు పదార్థాలు సేవించడానికి డబ్బుల కోసం అభినవ్ తన స్నేహితులు గంటెకంపు మధు కుమార్, కస్పారాజు నాగరాజు మిగితా స్నేహితులతో కలిసి నల్గొండ టు టౌన్, నార్కెట్ పల్లి, త్రిపురారం పోలీస్ స్టేషన్ పరిదిలో బైక్ లు ,పెట్రోల్ దొంగతనాలు చేసి ఆ డబ్బులతో మద్యం, గంజాయి సేవించి జల్సా చేసే వారు. ఈ క్రమములోనే వారం రోజుల క్రితం గంటెకంపు మధు కుమార్ అనే స్నేహితుడి తో కలిసి ఏపి లోని విజయవాడ రూరల్ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిదిలో పల్సర్ బైక్ ను దొంగతనం చేసి ఇద్దరు కలిసి అదే బైక్ పై




ఆంధ్ర ఒరిస్సా బార్డర్ లో ని సీలేరు వెళ్ళి అక్కడ ఒక్కొ కేజీ గంజాయి రూ3000 చొప్పున ఆరు కేజీలు కొనుగోలు చేసి అదే బైక్ పై నల్గొండ కు వచ్చి నల్గొండ టౌన్ లో ని ఫ్లై ఓవర్ సమీపములో కస్పారాజు నాగరాజు, జూలకంటి విష్ణు వర్ధన్, సంపత్ , సుశాంత్అలియాస్ డెడ్లి లకు ఒక్కొ కేజీ గంజాయి విక్రయించినట్లు చెప్పారు. మిగిలిన గంజాయి ని గంటెకంపు మధు కుమార్ , సింగపంగా రాకేశ్ లతో కలిసి విక్రయించడానికి వచ్చినట్లు కోరేపల్లి అభినవ్ అంగీకరించడంతో కేసు నమోదు చేసి ఐదుగురు నిందితులను రిమాండ్ చేసి వారి వద్ద నుంచి సుమారు మూడు లక్షల రూపాయల విలువైన 5 కిలోల గంజాయి ,5సెల్ ఫోన్ లు రెండు బైకు లు సీజ్ చేసినట్లు అడిషనల్ ఎస్పీ రమేష్ తెలిపారు. పరారీలో ఉన్న కస్పారాజు నాగరాజు, గంటెకంపు మధు కుమార్ , జూలకంటి విష్ణు వర్ధన్ , సంపత్ కుమార్, సుశాంత్ అలియాస్ డెడ్లి , సీలేరు కు చెందిన మనుకర్ లను త్వరలోనే పట్టుకోనునట్లు అడిషనల్ ఎస్పీ తెలిపారు. అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేసినా, అమ్మినా, వినియోగించినా ఉపేక్షించేది లేదని జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్ హెచ్చరించారు. నల్గొండ డి ఎస్పి కే శివరాంరెడ్డి పర్యవేక్షణలో నిందితులను పట్టుకున్న నల్గొండ టు టౌన్ సి ఐ ఎస్ రాఘవరావు, ఎస్ ఐ వై . సైదులు, హెడ్ కానిస్టేబుల్ పి.రాజు, కానిస్టేబుల్ బాలకోటి, షకీల్ ల ను ఎస్పి అభినందించినట్లు అడిషనల్ ఎస్పీ రమేష్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# మహిళపై దాడి

## - 5 తులాల బంగారం అపహరణ

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 02**



నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం ఏపి లింగోటం గ్రామంలో దుండగులు రెచ్చిపోయారు. గ్రామానికి చెందిన కొరివి సైదమ్మ ఇంట్లో ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి మెడలో ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన చోటుచేసుకుంది. సమాచారం ప్రకారం, ఈ ఘటన గురువారం రాత్రి సుమారు 8:45 గంటల సమయంలో జరిగింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న సైదమ్మపై దుండగులు అకస్మాత్తుగా దాడి చేసి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ నిందితులను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామస్తులు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు

# చిట్యాల ప్రాంతాన్ని మరో పటాన్‌చెరువుగా మార్చొద్దు

### భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### శాసనమండలి సభ్యుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

**చిట్యాల రూరల్, మే 02, ప్రభాతవార్త :** చిట్యాల చౌటుప్పల్ ప్రాంతంలో పెరుగుతున్న రసాయన పరిశ్రమల ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ ప్రాంతాన్ని మరో పటాన్‌చెరువుగా మారనివ్వ వద్దని శాసనమండలి సభ్యుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. భద్రతా ప్రమాణాలు పాటించని నోష్ పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చిట్యాల మండలం బొంగోనిచెర్వు రెవెన్యూ పరిధిలోని నోష్ రసాయన ల్యాబ్స్‌లో శుక్రవారం జరిగిన రియాక్టర్ పేలుడు ఘటనలో ఒక కార్మికుడు మృతి చెందగా, ఏడుగురు గాయపడిన ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో పరిశ్రమ ఎదుట శనివారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని బాధితులకు న్యాయం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఫార్మా కంపెనీలు విచ్చలవిడిగా పెరిగి కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని మండి పడ్డారు. ఒకే పరిశ్రమలో 23 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రమాదాలు జరగడం అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఏప్రిల్ 9న జరిగిన ఘటన తర్వాతే విచారణ జరిపి







చర్యలు తీసుకుని ఉంటే ఈ ప్రమాదం జరుగకపోవని, టెక్నాలజీ ఉన్నా కూడా యాజమాన్యం లాభాల కోసమే భద్రతా చర్యలు చేపట్టకపోవడంతో ఈ ఘటన జరిగిందని, దీనికి పరిశ్రమ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, సంబంధిత అధికారులపైనా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల చౌటుప్పల్ సమీపంలో చోటుచేసుకున్న ఘటనలను ప్రస్తావిస్తూ, ఫ్యాక్టరీల తనిఖీల్లో అధికారులు లోపభూయిష్టంగా వ్యవ హరిస్తున్నారని ఆరోపించారు. పరిశ్రమ యాజమాన్యాలతో సంబంధిత శాఖల అధికారులు ముడుపులకు అలవాటుపడి తనిఖీలు చేయకపోవడం వల్లే తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మృతి చెందిన బాలకృష్ణ కుటుంబానికి రూ.2 కోట్ల నష్టపరిహారం, గాయపడిన ఏడుగురికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు పాటించని రసాయన పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో చౌటుప్పల్‌చిట్యాల ప్రాంతాన్ని మరో పటాన్‌చెరువుగా మారనివ్వవద్దని ముఖ్యమంత్రి, కార్మిక శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం సీపీఐ నాయకులతో కలిసి ప్రమాదం జరిగిన ప్రొడక్షన్ బ్లాక్3ను పరిశీలించి, ఘటన జరిగిన విధానం, ఆ సమయంలో ఉన్న కార్మికుల సంఖ్య, వారు పాటించిన భద్రతా చర్యలపై వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ నాయకులు బొల్గూరి నర్సింహ, బొడిగె సైదులు, జిల్లా సత్యం, ఎండీ. అక్బర్, జిల్లా లక్ష్మయ్య, యాదయ్య, షరీఫ్, లింగయ్య, సీమ అంజయ్య, ఏర్పుల రాములు, బొబ్బలి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీలో నిర్లక్ష్యం..

## వృద్ధులు, వికలాంగుల అవస్థలు

**నకిరేకల్, ప్రభాత వార్త .మే 02,**



నకిరేకల్ మున్సిపాలిటీలో పెన్షన్ పంపిణీ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపాలిటీ పరిధిలోని తపాలా కార్యాలయాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న వృద్ధులు, వికలాంగులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 3000 మంది పెన్షన్‌దారులు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఒకే కేంద్రంలో పంపిణీ చేయడం వల్ల వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండాకాలంలో గంటల తరబడి నిలబడి పెన్షన్లు తీసుకోవాల్సి రావడం వారికీ మరింత కష్టంగా మారిందని తెలిపారు. ఈ సమస్యపై తపాలా శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కనీసం నాలుగు కేంద్రాల్లో పెన్షన్ పంపిణీ నిర్వహించాలని సూచించారు. బాబాసాహెబ్ గూడెం, మూసీ రోడ్, చీమలగడ్డ ప్రాంతాలతో పాటు అదనంగా మరో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ప్రతి కేంద్రంలో టెంట్లు, తాగునీటి సదుపాయం, కూర్చునే ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ కాలంలో ఇలాంటి సదుపాయాలు కల్పిస్తూ సక్రమంగా పెన్షన్ పంపిణీ జరిగేదని ఆయన గుర్తుచేశారు. పెన్షన్ కోసం వచ్చిన వృద్ధులు, వికలాంగులు తమకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి అందరికీ సులభంగా, గౌరవప్రదంగా పెన్షన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 02**

నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన నిర్వహించిన నీ వద్దను భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి శనివారం దేవాలయానికి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం స్థానిక నాయకులు సత్కరించారు. దేవాలయాల అభివృద్ధితో హిందూ సమాజ అభివృద్ధి కూడా ముడిపడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రజలు ఐక్యంగా ఆలయాల అభివృద్ధికి సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్, వార్డు సభ్యులు వడ్డెగోని రామలింగం, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు కలెక్టర్ అభినందన



అనంతగిరి మే 02 ప్రభాత వార్త:
నిరంతర శ్రమ,పట్టుదలతో జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చునని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షల్లో 562 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మాదా ప్రణీత ను జిల్లా కలెక్టర్ సత్కరించి అభినందనలు తెలిపారు.విద్యార్థులంతా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి,మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు సహాయ సహకారాలు అందించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.అదేవిధంగా ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు కలెక్టర్ను కలిశారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి తల్లాడ శ్రీనివాసరావు, శాంతినగర్ ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

మునగాల మే 2, ప్రభాతవార్త :



మునగాల మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ వినోద్ మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రత తీవ్రత ఎక్కువగా ఉన్న క్రమంలో ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఉదయం పూట పని ముగించుకోవాలని పని ప్రదేశంలో అస్వస్థకు గురైనట్లయితే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలన్నారు. ఉపాధి హామీ పని నిర్వహించడంలో నిర్వాహకులు వేసవి దృష్టిలో పెట్టుకొని కూలీలకు మంచినీటి వసతి టెంటు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సురేష్ ఆశ కూరాకుల అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నడిగూడెం, మే 2, ప్రభాతవార్త:
మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో 199798 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము శనివారం ఘనంగా నిర్వహించారు. చదువు చెప్పిన గురువులు కోటయ్య, విజయరాణి, నరసింహారావు, శేషగిరిరావు, లక్ష్మీనరసింహాచార్యులను ఈ సందర్భంగా పట్టు శాలువలతో సన్మానించారు. తమ శిష్యులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. గురువుల విద్యా బోధన, ప్రోత్సాహము, సహకారంతో జీవితంలో రాణించామని పూర్వ విద్యార్థులు అన్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అంజి, అనిల్, నవీన్, చంద్రారెడ్డి, ఎకలాస్ఖాన్ పేట, తండా సర్పంచులు దొడ్డి నరసింహారావు, ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, కోదండ రామాపురం సర్పంచ్ బొబ్బిలి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముగ్గురు సర్పంచులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## ధరల నియంత్రణలో విఫలం

నడిగూడెం, మే 2, ప్రభాతవార్త:
గ్యాస్ ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. వాణిజ్య రంగానికి సంబంధించి ఆ సిలిండర్ ఒక్కసారిగా 900 రూపాయల పైచిలుకు పెంచడం సామాన్యులపై మోయలేని భారం పడిందన్నారు. హోటల్స్ లో అన్ని రకాల టిఫిన్స్ ధరలు పెరగక తప్పదన్నారు. అంతేకాకుండా భోజనం ధరలు కూడా హోటల్స్ యాజమాన్యాలు పెంచుతారని అన్నారు. ఇప్పటికే టిఫిన్స్ ధరలు పెరిగాయని ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. నాలుగైదు రోజుల్లో పెట్రోల్ డీజిల్ ధరలు కూడా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వము సిద్ధమవుతుందని పేర్కొన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ధరలు పెంచకుండా లబ్ధి పొందేందుకు కేంద్ర ప్రభుత్వము ప్రయత్నించిందని ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. పెంచిన ధరలు తగ్గించేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

## ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన



చిలుకూరు, మే 2, ప్రభాతవార్త :
చిలుకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం ( కెవికె ) గడ్డిపల్లి మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శని వారం రైతులకు ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా భూ సారా పరీక్ష ఉపయోగాలు, మోతాదు ఎరువుల వాడకం, ప్రయోజనాల పట్ల రైతులకు అవగాహన కల్పించారు, అనంతరం కె వి కె శాస్త్రవేత్త ఆదర్శ్ మాట్లాడుతూ రాబోవు వానాకాలంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నానో యూరియా డి ఏ పి, 500 నానో యూరియా బాటిల్ ఒక బస్తా 45 కేజీలు సాంప్రదాయ యూరియాకు సమానంగా పని చేస్తుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి(తినివీ) చంద్ర శేఖర్ వసీమ, శిరీష, రైతులు కస్తూరి సైదులు, సైదిరెడ్డి అల్సాని వెంకటేశ్వర్లు, నరసింహారావు, నెల్లూరి నాగేశ్వరరావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామపురంలో ఘనంగా మేడే ఉత్సవాలు

చిలుకూరు, మే 2, ప్రభాతవార్త :
చిలుకూరు మండలంలోని సీతారామపురం గ్రామంలో సిపిఐ పార్టీ ( ఏఐటియుసి) యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి కార్మికుల జెండా, ఎర్ర జెండాను సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి రుద్రయ్య ఆవిష్కరించి మాట్లాడారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు, అమరుల త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను పాలకులు హరించి వేస్తున్నారని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులు మరోసారి పోరాట తంతాను అవలంబాల్సిన అవసరం ఉందన్నారు, కార్మికులు వ్యక్తి చాకిరి నుండి పొందిన రోజే మేడే అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గన్న వెంకటేశ్వర్లు, అల్లా వెంకట సత్యం, బాలబోయిన గురవయ్య, తోడేటి పెద్ద సర్వయ్య, గన్న లక్ష్మయ్య, గన్న కనకయ్య, జక్కి పురుషోత్తం, గెల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం

నడిగూడెం, మే 2, ప్రభాతవార్త:
పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలకు చెందిన బొమ్మిడి మైథిలి 560 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా బాలిక ప్రశంసా పత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా మైథిలిని కలెక్టర్ సన్మానించారు. అభినందించారు. ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఎంఈఓ వనం సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు డా॥ ఉపేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మండల టాపర్ ను అభినందించిన కలెక్టర్



నడిగూడెం , మే 2, ప్రభాతవార్త:
పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని కె. శ్రావణి 546 మార్కులు పొంది మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. ఈ క్రమంలో కోదాడలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా శ్రావణి మేమెంటో, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కలెక్టర్ బాలికను అభినందించారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువు ప్రాధాన్యతను గుర్తించి సమాజంలో గుర్తింపు తెచ్చుకునేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో అందరి సహకారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దయానందరాణి, నడిగూడెం ఎంఈఓ వనం సత్యనారాయణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు టేక్ హోమ్ రేషన్

నడిగూడెం, మే 2, ప్రభాతవార్త:



మండలంలో ని సిరిపురం అంగన్వాడీ కేంద్రం3లో శనివారం టీచర్ వి.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. అనంతరం వేసవి సెలవుల దృష్ట్యా గర్భిణీలు,బాలింతలు, పిల్లలకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ చేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటింటికి రేషన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వి.రామారావు, ఉప సర్పంచ్ కె.రమేష్, ఆశా వర్కర్ కె.అరుణ, హెల్పర్ పి.పద్మ, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న క్రీడా శిబిరం

నడిగూడెం, మే 2, ప్రభాతవార్త:



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిబిరం కొనసాగుతుంది. ఏప్రిల్ 24 న శిబిరాన్ని ప్రారంభించి సంవత్సరాలలోపు విద్యార్థులకు కబడ్డీ క్రీడలో శిక్షణ ఇస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తూ క్రీడా నైపుణ్యాలను పెంపొందిస్తున్నారు. జూన్ 11 వరకు ఈ క్రీడా శిబిరం కొనసాగుతుంది. ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు తిరిగి సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు క్రీడా శిబిరాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు పెంపొందేలా శిక్షణ ఇస్తున్నారు. విద్యాశాఖ అధికారులు లు క్రీడా శిబిరాలను సందర్శిస్తూ పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. సీనియర్ క్రీడాకారులు కూడా విద్యార్థులకు కబడ్డీ క్రీడలో శిక్షణ ఇస్తున్నారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ఉండేందుకు ఈ క్రీడా శిబిరాలను ఉపయోగించుకునేందుకు ప్రభుత్వము, క్రీడల శాఖ అధికారులు మండల స్థాయిలో క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు.

# సేవకుడిగా వస్తున్న.. ఈఎల్వి భాస్కర్

**చండూరు రూరల్ ప్రభాత వార్త .**

సేవకుడిగా మీ ముందుకు వస్తున్నానని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. మే డే ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీ, మునుగోడు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్ మండలాల గ్రామపంచాయతీ కార్మికులకు చండూరు మండల లో గల తాస్కానిగూడెం గోకుల్ ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూమే 01 న మే డే వేడుకలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటారని, 145 సంవత్సరాలకు పూర్వం చికాగో నగరంలో కార్మికులు 8 గంటలు పని చేయాలని కోరుతూ ఉద్యమించారని, ఆ సందర్భంలో కార్మికులపై చేసిన దాడి లో రక్తం చిందిన సందర్భాలకు గుర్తుగా మే ఒకటో తేదీన కార్మిక దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఆయన మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు గత 7 నెలల నుండి జీతాలు రావడంలేదని, మహిళా సంఘం డబ్బులు కట్టడానికి, ఇంట్లో తినడానికి సరుకులకు



తెచ్చుకోవడానికి డబ్బులు లేకుండా ఇబ్బంది అవుతుందని తెలిపారు . భాస్కర్ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు, మేము మీలాగే అన్ని పనులు చేశామని, ఎన్నో బాధలు కష్టాలు అనుభవించి పట్టుదలతో పేదరికం ను జయించి చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఈ స్థాయికి వచ్చానని అన్నారు. ప్రభుత్వానికి నెల రోజులు గడువు ఇచ్చి అప్పటికి జీతాలు చెల్లించకపోతే, ప్రభుత్వం దిగివచ్చి జీతాలు చెల్లించేంతవరకు చండూరు మండల కేంద్రం లో నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్మికులతో ధర్నా, నిరాహార దీక్షలు నిర్వహిద్దామని దానికి నా మద్దతు ఉంటుందని అన్నారు. మునుగోడుకు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, మన తాతల తండ్రుల కాలం నుంచి నీళ్ల కోసం ఎప్పుడు పోరాడుతూనే ఉన్నామని పేర్కొన్నారు. మన నీరు మన హక్కుమన పోరాటం పేరుతో డిండి ఎత్తిపోతల పథకం శివన్నగూడెం రిజర్వాయర్ పూర్తి చేయాలని ప్రజల, రైతుల పక్షాన పోరాడుతున్నానని దీనికి మీరందరూ వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులకు చీరలు, పురుష కార్మికులకు ఒక జత బట్టలు తో సన్మానించారు. అనంతరం కార్మికుల అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు ఇరగదిండ్ల అశోక్, చండూరు బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, చండూరు మున్సిపల్ కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు, పడమటి తాళ్ల , కోటయ్య గూడెం సర్పంచ్ గాలేంక రాంబాబు, దామర సర్పంచ్ సహదేవులు, సిఐటియు నాయకులు వరికుప్పల ముత్యాలు, పుట్టపాక ఉప సర్పంచ్ కిరణ్, కత్తుల లక్ష్మయ్య, కావలి యాదగిరి, వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఈఎల్వి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అంకితభావంతో పని చేయాలి

**..చండూరు ప్రభాతవార్త....**

.. వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని మునుగోడు నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని , ప్రజలకు నీతి ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మునుగోడు నియోజకవర్గ స్థాయి సమావేశమును శనివారం చండూరులో గల శీల అనసూయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశాన్ని మునుగోడు నియోజకవర్గం ప్రత్యేక అధికారి, చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో



గాను ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామపంచాయతీలలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు. మున్సిపల్ కమిషనర్, చైర్మన్ , మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేయాలని అన్నారు. అదేవిధంగా ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు , ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే విధంగా చూడాలని తెలిపారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు కావలసిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతు భరోసా , మహాలక్ష్మి పథకాలతో ప్రజాపాలన అందిస్తుందని అన్నారు. మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ పీడత ప్రాంతం , కనుక ప్రజలకు మిషన్ భగీరథతో త్రాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు . వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలను వేగవంతం చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు . అదేవిధంగా గట్టుప్పల మండలంలో ఫార్మా కంపెనీలకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని అధికారులకు సూచించారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , ఎమ్మెల్సీగా నేను మునుగోడును ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుటకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో వందరపు శ్రీదేవి , ఎంపీడీవో బండారు యాదగిరి , తహసిల్దార్ రమాకాంత్ శర్మ , చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం , నియోజకవర్గస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం- ఫామ్ ఆయిల్ తోట దగ్ధం..

**విద్యుత్ వైర్లు చెట్లకు ఆనుకొని ప్రమాదం..**

**షిఫ్టింగ్ చేయమని పలుమార్లు విన్నవించినా పట్టింపు లేని అధికారులు**

**..వెంటనే విద్యుత్ లైన్ షిఫ్టింగ్ చేసి రైతును ఆదుకోవాలి.**

**మునుగోడు మే 02 (ప్రభాత వార్త)**

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి పామ్ ఆయిల్ తోట దగ్ధమైన సంఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని ఎల్లగూడెం గ్రామపంచాయతీలో శనివారం చోటుచేసుకుంది.. రైతు మేకల నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తనకున్న 10 ఎకరాల పట్టా భూమిలో గత ఐదు సంవత్సరాల క్రితం సబ్సిడీ క్రింద పామ్ ఆయిల్ మొక్కలను ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నాటామని తెలిపారు.. అయితే అదే పట్టా భూమి నుంచి విద్యుత్ లైన్ ఉందని పామ్ ఆయిల్ చెట్లు ఏపుగా పెరిగే సమయంలో విద్యుత్ వైర్ల నుండి ప్రమాదం జరిగే అవకాశం ఉందని మండల విద్యుత్ అధికారులకు పలుమార్లు విద్యుత్ లైన్ షిఫ్టింగ్ చేయాలని విన్నవించామని అన్నారు. అయినా కూడా విద్యుత్ అధికారులు పట్టింపు లేకుండా నిర్లక్ష్యం వహించారని... అధికారుల తప్పిదం వల్లనే దాదాపు ఎకరంలోపులో ఉన్న చెట్లు విద్యుత్ తీగలు ఆనుకొని దగ్ధం అయినవని తెలిపారు. వెంటనే విద్యుత్ లైన్ షిఫ్టింగ్ చేసి నష్టపోయిన రైతును ఆదుకోవాలని టిపిసిసి ప్రచార కార్యదర్శి మేకల ప్రదీప్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. లేనియెడల అధికారులు తప్పకుండా మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ఆయిల్ పామ్ఖి (విలీనివీవీశి) ద్వారా పామ్ ఆయిల్ చెట్ల సాగును ప్రభుత్వం భారీగా ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా ఆయన



అన్నారు. అలాగే దీని ద్వారా 202526 నాటికి 6.5 లక్షల హెక్టార్ల అదనపు విస్తీర్ణాన్ని సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. కానీ ప్రభుత్వ అధికారులు విద్యుత్ లైన్ల విషయంలో నిర్లక్ష్యం వహించడం వల్ల ఫామ్ ఆయిల్ చెట్లు ప్రమాదానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. దీనివల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగార్చే విధంగా అధికారులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మునుగోడు వార్త

### ఘనంగా బొడ్డు సత్తయ్య వర్ధంతి...

**....చండూరు ప్రభాతవార్త...**



. నల్లగొండ జిల్లా కోర్టు విశ్రాంత ముఖ్య పరిపాలన అధికారి బొడ్డు సత్తయ్య యాదవ్ 04 వ వర్ధంతిని శనివారం చండూరులో ఆయన కుటుంబ సభ్యులు , నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు నియోజకవర్గ గొల్ల కురుమ సంఘం కన్వీనర్ బూడిద లింగ యాదవ్ , చండూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు , ఆయన సమాజ సేవ నిబద్ధత , న్యాయపరమైన విలువలు అందరికీ ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, పుల్లెంల గ్రామ సర్పంచ్ ముక్కామల వెంకన్న, దో టి .లింగయ్య, జక్కలి అంజయ్య యాదవ్ , శరత్ బాబు యాదవ్ , శ్రీశైలం యాదవ్ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### ఉపాధి హామీ పనులు పరిశీలించిన సర్పంచ్

**మునుగోడు మే 02 (ప్రభాత వార్త)**



మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ పాలకూరి రమాదేవి శనివారం పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని జాగ్రతలు పాటిస్తూ పనులు చేయాలని, ఉదయం గంటల 7.30 నిమిషాల నుంచి గంటల 10.30 నిమిషాల వరకు ఉపాధి హామీ పనులు జరిగేలా చూడాలని అన్నారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్ కు ఉందని తెలిపారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకూరి నరసింహ గౌడ్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### రాహుల్‌ని ప్రధాని చేయడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యం



**ఆలేరు మే 2 ప్రభాతవార్త :**

రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిగా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని యూత్ కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జ్ భవ్య జి తెలిపారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో మాట్లాడుతూ, యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యకలాపాలను గ్రామ స్థాయికి విస్తరించి, యువతను నాయకత్వంలోకి తీసుకురావడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం లో మంగ కిరణ్ కుమార్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఆలేరు మండలు అధ్యక్షులు బండపల్లి మహేష్, వలపు రమేష్, శ్రవణ్ రెడ్డి, నర్సి రెడ్డి, సురేష్, పర్శి నరేష్, కోరుటూరి సత్తిష్ తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లి డిపో కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన జేఏసీ

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మే 02**

నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశంను కలిసి కార్మికుల సమస్యలను వినిపించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకారం తెలిపిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు. దీనిపై స్పందిస్తూ కార్మికుల 32 సమస్యల పరిష్కారానికి విధి విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలుస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇవ్వగా, జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. నార్కట్‌పల్లిలో నిర్వహించనున్న విజయోత్సవ సభకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అయితే, నార్కట్‌పల్లి డిపోలో కార్మికులు తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది. రోజుకు 16 నుంచి 17 గంటలపాటు విధులు నిర్వహిస్తున్నప్పటికీ తగిన వేతనం అందడం లేదని తెలిపారు. ఇతర డిపోలతో పోలిస్తే ఇక్కడ ఆర్డినరీ సర్వీసుల కిలోమీటర్లు 468గా ఉండటం కార్మికులకు భారంగా మారిందని చెప్పారు. నల్గొండ డిపోలో అదే సేవలకు 388 కిలోమీటర్లకే స్పెషల్ ఆఫ్ డ్యూటీ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేయాల్సి రావడం వల్ల కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అలాగే డిపో



అధికారులు, ముఖ్యంగా డీఎం కార్యాలయంలో సిబ్బంది అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. విజయోత్సవ సభకు ముందే కిలోమీటర్ల తగ్గింపు, అధికారుల ప్రవర్తనలో మార్పు రావాలని జేఏసీ డిమాండ్ చేసింది. లేకపోతే ఆర్టీసీ అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి మరిన్ని చర్యలు చేపడతామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు బోయపల్లి భూషణ్, కార్యదర్శి జంగయ్య, సహాయ కార్యదర్శి వెంకన్న, సభ్యులు నడింపల్లి మల్లేష్, లింగాల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మే 2**



నార్కట్‌పల్లి రైతు వేదికలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించి అన్నదాతలకు విస్తృత అవగాహన కల్పించారు మండల వ్యవసాయ అధికారులు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వివిధ పంటల సాగు పద్ధతులపై శాస్త్రవేత్తలు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ బాబు మాట్లాడుతూ, రైతులు అధిక



దిగుబడులు మరియు నాణ్యమైన ఉత్పత్తులు సాధించాలంటే శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక పద్ధతులను పాటించడం అత్యవసరమన్నారు. ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచే, నేలకు హానీ కలిగించని నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించారు. అలాగే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు అందించే వంగడాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కేవీకే కంపసాగర్‌కు చెందిన ఉప శాస్త్రవేత్త సాయిప్రియ రైతులకు అధిక సాంద్రత, పత్తి సాగుపై అవగాహన కల్పించారు. పత్తి సాగులో కొత్త విధానాలు అవలంబించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గౌతం, ఉద్యాన శాఖ అధికారి శ్వేత, చిప్పలపల్లి సర్పంచ్ బండ అంజిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారి, మండలానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికులపై అణచివేతకు వ్యతిరేకంగా పోరాట పిలుపు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 02**

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మేడే సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, సభ నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో మేడే జెండాలను ఎగురవేసి, బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సభలో కార్మిక హక్కుల పరిరక్షణపై నాయకులు గళమెత్తారు. ఈ సందర్భంగా ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత కార్మికుల పరిస్థితులు 1886లో చికాగోలో మేడే పోరాటాల ముందు ఉన్న దారుణ స్థితులను తలపిస్తున్నాయని విమర్శించారు. ఎనిమిది గంటల పని విధానం, కనీస వేతనాలు వంటి హక్కుల కోసం 140 ఏళ్ల క్రితం కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగా వచ్చిన చట్టాలను ప్రస్తుత పాలకులు బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ బిల్లుల వల్ల పని గంటలు, కనీస వేతనాలు, యూనియన్ హక్కులు, మహిళా కార్మికుల హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని పేర్కొన్నారు. పరిశ్రమల్లో పోలీసు జోక్యం పెరగడం,



కేసులు నమోదు చేయడం ద్వారా కార్మికులపై అణచివేత కొనసాగుతోందని అన్నారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని, అదే మేడే మృతవీరులకు నిజమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక నాయకులు దేశపాక సైదులు, గాదె ఎల్లేష్, గాదె శ్రీహరి, పురం రాంబాబు, బైరు వెంకన్న గౌడ్, దేశపాక శ్రీరాములు, పొలిమర వెంకటయ్య, హెచ్ మారయ్య, మారుగోని వెంకటయ్య గౌడ్, కాటం సైదులు యాదవ్, కాటం మారయ్య యాదవ్, బొల్లు యాదగిరి, కొమ్ము యాదగిరి, రాపోలు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో సమస్యలపై వినతిపత్రం సమర్పణ

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మే 02**

నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు నల్గొండ జిల్లా రీజినల్ మేనేజర్‌ను సంప్రదించారు. రీజినల్ మేనేజర్ అందుబాటులో లేక పోవడంతో, పర్సనల్ ఆఫీసర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం ద్వారా జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్మికుల పనిభారం, పని గంటలు మరియు ఇతర పరిపాలనా సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కార్యదర్శి జంగయ్య, సహాయ కార్యదర్శి వి. వెంకన్న, లింగాల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.






# హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నగర సంకీర్తన



**చిట్యాల, మే 2, ప్రభాతవార్త** ఈనెల 5వ తేదీన గ్రీన్ గోవ్ పాఠశాలలో నిర్వహించనున్న హిందూ సమ్మేళన సమితి కార్యక్రమ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు చిట్యాల పట్టణంలోని అన్ని వార్డుల్లో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కార్యక్రమాల ప్రచార కరపత్రాలను అందజేయడం జరిగింది. ఈనెల 5వ తేదీన జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సోదరులందరికీ ఆహ్వాన పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డుల్లో కోలాట భజన బృందం చే పాటలు పాడుతూ నృత్యాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి గౌరవాధ్యక్షుడు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, అధ్యక్షుడు తెరటుపల్లి హనుమంతు, ప్రధాన కార్యదర్శి ఏళ్ల అనంతరెడ్డి, కార్యదర్శులు, కార్యకర్తలు, మహిళా విభాగ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరల పెంపు సామాన్యుడిపై భారం

**కట్టంగూర్, మే 2, ప్రభాతవార్త,** కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను



ఒక్కసారిగా భారీగా పెంచడం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నామని బహుజన సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కత్తుల కాన్షీరామ్ తెలిపారు. ఈమేరకు శనివారం కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యుద్ధ పరిస్థితుల పేరుతో ధరలు పెంచడం సరైంది కాదని, ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలను రూ.993 వరకు పెంచడం ప్రజలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ పెంపు ప్రభావం నేరుగా కాకపోయినా పరోక్షంగా సామాన్య ప్రజలపైనే పడుతుందని పేర్కొన్నారు. హోటళ్లు, చిన్న వ్యాపార సంస్థలు, టీ స్టాళ్లు, రెస్టారెంట్లు ఈ అదనపు భారం మొత్తాన్ని వినియోగదారుల పైనే మోపాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే పెరుగుతున్న ధరలతో ఇబ్బందు లు పడుతున్న పేద, మధ్య తరగతి ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక భువనగిరి పార్లమెంటు పరిధిలోని ప్రజల సమస్యలపై స్థానిక పార్లమెంట్ సభ్యులు స్పందించాల్సి న అవసరం ఉందని కాన్షీరామ్ గారు గట్టిగా ప్రశ్నించారు. ధరల పెంపు వంటి కీలక అంశాలపై ప్రజల తరఫున కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, పార్లమెంటులో గొంతెత్తడం వారి బాధ్యత కాదా అని ప్రశ్నించారు. ప్రజల సమస్య లపై మౌనం వహించడం కంటే, స్పష్టమైన వైఖరి ప్రకటించి ధరల తగ్గింపునకు ఒత్తిడి తీసుకురావా లని డిమాండ్ చేశారు. ప్రజల జీవన వ్యయాన్ని పెంచే ఈ విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, పెంచిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బహుజన సమాజ్ పార్టీ తరఫున భువనగిరి పార్లమెంటు ఇంచార్జి కత్తుల కాన్షీరామ్ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మే 2**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని "న్యాక్" (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్) లో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం నిరుద్యోగ యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య అతిపెద్ద సమస్యగా ఉందని, అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదివిన చదువుకు ఉద్యోగం ఇచ్చే విధంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది , అందులో భాగంగా అన్ని జిల్లాలలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వాలని ఆయన కంపెనీలతో కోరారు. యువత పెద్ద ఎత్తున జాబ్ మేళాకు వస్తున్నందున ఆదివారం కూడా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా సిమెంటు కంపెనీలు, రైస్ ఇండస్ట్రీస్, ఫార్మా తదితర అనేక కంపెనీలు ఉన్నాయని, అందువల్ల స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం తో పాటు, కంపెనీలపై కూడా ఉంది . నిరుద్యోగ యువత ఎలాంటి ఉద్యోగం వచ్చినా ముందుగా చేరాలని, అనవసరంగా సమయం వృధా చేసుకోవద్దని ,ఉద్యోగం చేస్తూ



ఉన్నత ఉద్యోగాల కోసం చదువుకోవాలని, ప్రత్యేకించి గ్రూపు ఇతర ఉద్యోగాలకు చదువుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంఎస్ ఎం ఈ కింద పరిశ్రమలు స్థాపించేందుకు అవకాశం ఉందని, దీని ద్వారా కూడా స్వయం ఉపాధి పొందవచ్చు . గతంలో తన హయాంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 18,400 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. నల్గొండ జిల్లా లోని న్యాక్ సంస్థ అతిపెద్దదని, దీని ద్వారా అనేక వృత్తులలో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు .పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సౌకర్యం అన్ని కల్పించామని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలలో అనేక మంది చనిపోతున్నారని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రతను చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల జిల్లాలో ఫార్మా కంపెనీలో సంభవించిన ప్రమాదాల పై మాట్లాడుతూ అన్ని కంపెనీలు భద్రత చర్యలను తప్పకుండా పాటించాలని చెప్పారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా నిర్వహిస్తున్న జాబ్ మేళాలో నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 124 కంపెనీలు జాబ్ మేళాలో ఉద్యోగాలు ఇచ్చేందుకు రావడం జరిగిందని, ఇందులో ఐటి, బ్యాంకింగ్ ,కంప్యూటర్ ,బిజినెస్ సర్వీస్ వంటి రంగాలలో ఉద్యోగాలు పొందే దుకు అవకాశం ఉందని తెలిపారు. కంపెనీలు వారి వద్ద ఉన్న అన్ని ఖాళీలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం రావడం ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి మారుతుందని, ఇది మంచి అవకాశం అని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ డైరెక్టర్ రాజేందర్రెడ్డి తదితరులు మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ కలెక్టర్ వై. అశోక్ రెడ్డి డిప్యూటీ మేయర్ అష్రాఫ్ అలీ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ ,జిల్లా క్రీడలు, యువజన సర్వీసులు అభివృద్ధిలో శాఖ అధికారి అక్బర్ ఆలీ, పరిశ్రమల శాఖ జిఎం సతీష్, న్యాక్ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర రోడ్ల భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి




**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మే2** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రం లోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన నల్గొండ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు గ్రామ ,మండల స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు మహిళలకు ఉచిత సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్, వంటి ఆరు గ్యారెంటీలను ఇచ్చి అమలు చేస్తున్నదని, అంతేకాక ఇవ్వని వాగ్దానాలు, దేశంలో ఎక్కడా లేనివిధంగా పూర్వ ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ పరంగా మధ్యాహ్న భోజనం అందించనుందని తెలిపారు. ఉదయం రాగిజావ, మధ్యాహ్నం భోజనం ,సాయంత్రం సమయంలో అల్పాహారం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏదైనా ప్రమాదవ శాత్తు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనుందని తెలిపారు. ఇది తెలంగాణలో విప్లవాత్మకమైన పథకం అని అన్నారు. ఈ పథకం కింద సంవత్సరంలో 1400 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని తెలిపారు .వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉచిత విద్యుత్తు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేయడం జరిగిందని, తిరిగి తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఉచిత బస్సు పథకం కింద రెండు కోట్ల 86 లక్షలు మంది మహిళలు బస్సులలో తిరగడం జరిగిందని, ఉచిత విద్యుత్ కింద 5000 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు . నల్గొండ పట్టణంలో రామగిరి టెంపుల్ నుండి దేవరకొండ రోడ్డు వరకు 15 కోట్ల రూపాయలతో రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని, జాబ్ మేళా ద్వారా 5000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పించి అపాయింట్మెంట్ ఆర్డర్లు కూడా ఇస్తున్నట్లు చెప్పారు. నల్గొండ నియోజకవర్గంలో 740 మంది ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఇంకా ఇండ్లు మొదలు పెట్టలేదని, ఈ నెలాఖరు నాటికి చేపట్టిన ఇంద్రమ్మైండ్లన్నీ పూర్తి కావాలని ,ఎవరైనా ఇండ్లు నిర్మించుకునేందుకు ఇష్టం లేనట్లయితే తక్షణమే రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని, అలాంటి జాబితాను సోమవారం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలాంటి వారి స్థానంలో కొత్త లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, జూన్ నుండి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు పొందేందుకు అనుమతి వస్తుందని, అందువల్ల మే చివరినాటికి నిర్మాణం చేపట్టిన ఇండ్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇండ్లను నిర్మించడం జరుగుతున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా రైతుల చెల్లింపులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు



పంపించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రతి గ్రామంలో ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో దగ్గరగా ఉండేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలను చదివి వినిపించారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్య మంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. డిప్యూటీ మేయర్ అష్రాఫ్ అలీ , రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర పవార్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# నల్లగొండ వార్త

## రెండవ రోజు కొనసాగనున్న జాబ్ మేళా

**నల్గొండ ప్రభాతవార్త మే 2**




నల్గొండ న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్) కేంద్రం లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత ఎక్కువగా వస్తున్నందున జాబ్ మేళాను రెండు రోజుల పాటు నిర్వహించాలన్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కూడా జాబ్ మేళా ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన నిరుద్యోగ యువత ఆదివారం ఉదయం 9 గంటలకు న్యాక్ కేంద్రంలో ఉద్యోగాల కై వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు .జాబ్ మేళా ప్రారంభోత్సవం సందర్భంగా చాలామంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రావడం చూసిన మంత్రి ఆదివారం కూడా జాబ్ మేళాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు .రాష్ట్ర మంత్రివర్యుల ఆదేశాల మేరకు జాబ్ మేళాలను మరో రోజు పొడగించినట్లు కలెక్టర్ వెల్లడించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### : జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ, మే 2, ప్రభాత వార్త:** యువత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే చెడు అలవాట్లు, వ్యసనాలను దూరంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగం నివారణపై అవగాహన కల్పిం చేందుకు పోలీస్ మరియు ఉమెన్ చైల్డ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అతిథులుగా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే చెడు అలవాట్లు, వ్యసనాలను దూరంగా ఉంచుకోవాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు నో చెప్పండి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరండి అని సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం మరియు సమాజానికి తీవ్ర హానిని కలిగిస్తుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, గుండె, కాలేయం వంటి ముఖ్య అవయవాలు దెబ్బతింటాయని, మానసికంగా ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అలాగే చదువుపై దృష్టి కోల్పోవడం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడవచ్చని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ ఆఫర్ చేసినప్పుడు స్పష్టంగా కాదు అని చెప్పాలని, చెడు స్నేహితులను దూరంగా ఉంచు కోవాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే 100 లేదా 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ వినియోగం చట్టపరంగా నేరమని, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,నల్లగొండ డీఎస్పీ శ్రీ శివరాం రెడ్డి , టూ టౌన్ సిఐ శ్రీ రాఘవరావు , వన్ టౌన్ సిఐ శ్రీ రాజశేఖర్ రెడ్డి , ట్రాఫిక్ సిఐ శ్రీ మహాలక్ష్మయ్య , ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు ధాన్యం కొనుగోళ్లుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**భువనగిరి రూరల్ మే 2 ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండి కొనుగోళ్ళను వేగవంతం చేయాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్ళను వేగవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు వ్యవస్థను గణనీయంగా బలోపేతం చేస్తూ, గత పదేళ్లలో చేయని విధంగా రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి గరిష్టంగా 48 గంటల లోపే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షి స్తూ రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు.మూసి పరివాహక ప్రాంతం కావడంతో



కొంతమేర తాలు సమస్య ఉన్నప్పటికీ, అధికారుల సమన్వయంతో దాన్ని సమర్థంగా అధిగమిస్తున్నారని రైతులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.ఎఫ్ సి ఐ, సివిల్ సప్లైయిస్ శాఖలు నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం జిల్లాలోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి నమోదవుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు.రైతులు అధికంగా ఉత్పత్తి చేయడం వల్ల కొన్నిచోట్ల తాలు శాతం పెరగడంతో మిల్లర్లు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని 37 శాతం తాలు ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు.ప్రభుత్వ అధికారులు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి తాలు సమస్యతో పాటు ఇతర సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. లారీల కొరత ఉన్నప్పటికీ సమస్యను త్వరితగతిన అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామని హామీ ఇచ్చారు




## వికలాంగుల పెన్షన్ రూ.6,000 అమలు చేయాలి

**అడ్డగూడూరు, మే 2 (ప్రభాత వార్త)**



:వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మే 1 నుంచి 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ తెలిపారు. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని చిర్రగూడూరు, జానకీపురం, చౌల్లరామారం గ్రామాల్లో శనివారం సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లోని వికలాంగుల సమస్యలను తెలుసుకొని మాట్లాడిన ఆయన, సదరం సర్టిఫికెట్, యూడీఐడీ కార్డు ఉన్నప్పటికీ గత ఐదేళ్లుగా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నామని పలువురు వికలాంగులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రతి వికలాంగ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా వికలాంగుల పెన్షన్‌ను రూ.6వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్త పెన్షన్లు మంజూరు చేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.అనంతరం చిర్రగూడూరు, జానకీపురం, చౌళ్ళరామారం గ్రామాల్లో గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిత్తలూరి శ్రీహరి, అడ్డగూడూరు మండల అధ్యక్షులు దుస్సా వెంకటేశం, చిర్రగూడూరు గ్రామ అధ్యక్షురాలు శీల శోభ, కార్యదర్శి మాదాని బాలరాజు, జానకీపురం గ్రామ అధ్యక్షులు చింత పరశురాములు, కార్యదర్శి బోనాల బాబు, చౌల్లరామారం గ్రామ అధ్యక్షులు సంఫీ మల్లేశం, కార్యదర్శి సురకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మం అతి ప్రాచీనమైనది

### కాశీ పీఠాధిపతి శివ నాగేంద్ర సరస్వతి మహాస్వామిఆకట్టుకున్న హిందూ సమ్మేళనం

**బీబీనగర్, మే 2 ప్రభాతవార్త:**



మండలంలోని కొండమడుగు గ్రామంలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని హిందూ అమ్మాయిల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 41వ కాశీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ నాగేంద్ర సరస్వతి మహాస్వామి తో పాటు హిందూ వక్తలు హాజరయ్యారు. హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ముందుగా గోమాత పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాశి పీఠాధిపతి శ్రీశ్రీ శివ నాగేంద్ర సరస్వతి మహాస్వామి మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని అన్నారు. హిందూ సమాజాన్ని నేటి సమాజానికి యువత చెడు మార్గంలో వెళ్లకుండా హిందూ సమాజాన్ని కాపాడుకునేందుకు మన ముందున్న సవాలనే ఎదుర్కొంటూ హిందూ దేశంగా గర్వంగా చెప్పుకునేందుకు ముందుకు సాగాలని పేర్కొన్నారు. హిందువుల ఐక్యత, ధర్మజాగృతి, సాంస్కృతి బలోపేతమే లక్ష్యం అని అన్నారు. మానవ మనుగడలో హిందూధర్మం అతి ప్రాచీనమైనదని, మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం మన అందరి బాధ్యత అని అన్నారు. సమ్మేళనంలో స్వామీజీ పాటలు పాడుతూ అందరినీ అలరింపజేశారు. అంతకుముందు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలు గుండ్ల శారద భేతి కన్నయ్య లతోపాటు గ్రామ సర్పంచ్ కడెం పాండురంగం, ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్, అధ్యక్షులు మా శెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి కడెం ప్రసాద్, రాష్ట్రీయ స్వయం సేవకులు నరేష్, అరవింద్, శివశరణ్, మహేష్, గోమాత సంరక్షకుడు బండారి బాబురావు, దేవస్థాన కమిటీ చైర్మన్ బాల్ రాజ్, భజన మండలి, సమితి సభ్యులు తదితరులు

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి కొత్త మార్గదర్శకాలు

### అమలుజిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో ప్రజల వినతులను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం జారీ చేసిన తాజా మార్గదర్శకాల మేరకు ఇకపై ప్రతి సోమవారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు.ఇకపై ఆయా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని, సంబంధిత ఆర్‌డీఓ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఇప్పటి వరకు ఉపయోగిస్తున్న ఎన్‌ఐసీ పోర్టల్ స్థానంలో సీజీజీ ప్రజావాణి పోర్టల్ ద్వారా నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి వినతిదారునికి యూనిక్ రిఫరెన్స్ నంబర్‌తో కూడిన రసీదు ఇవ్వబడుతుందని, దీని ద్వారా వారు తమ ఫిర్యాదు స్థితిని ఆన్‌లైన్‌లో సులభంగా తెలుసుకోవచ్చన్నారు.సీజీజీ పోర్టల్ ద్వారా వినతుల నమోదు, శాఖల వారీగా కేటాయింపు, చర్యల నివేదికలు, మధ్యంతర నివేదికలు, ఫిర్యాదుల స్థితి పర్యవేక్షణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అధికారులు ప్రతి వినతిని 30 రోజుల్లోపు పరిష్కరించి, సంబంధిత నివేదికలను పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. నిర్ణీత గడువు దాటితే ఆ వినతులు స్వయంచాలకంగా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్తాయని హెచ్చరించారు.ప్రజల సమస్యలను సమర్థవంతంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి ఉండాలని సూచించారు. ప్రజలు సీజీజీ ప్రజావాణి పోర్టల్‌ను వినియోగించుకొని తమ వినతులను నమోదు చేసుకోవాలని, వాటి స్థితిని ఆన్‌లైన్‌లో తెలుసుకోవాలని కోరారు.ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కూర్చునే సదుపాయం, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు

## బిజెపి నాయకులు అవగాహనా రాహిత్యంగా మాట్లాడం సరికాదు

**భువనగిరి రూరల్ మే 2 ప్రభాతవార్త**



బిజెపి నాయకులు కొనుగోల కేంద్రాలపై అవగాహన రాహిత్యంగా మాట్లాడం సరికాదని విమర్శించారు.ఏప్రిల్ 22న హన్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, నాలుగు రోజుల్లోనే వచ్చి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నెల రోజులుగా కొనుగోలు జరగడం లేదని వ్యాఖ్యానించడం పూర్తిగా అ వగాహన రాహిత్యానికి నిదర్శ నమని అన్నారు.వాస్తవాలు తెలుసుకోకుండా రైతులను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. సివిల్ సప్లై మంత్రి,జిల్లా అధికార యంత్రాంగం ప్రతీ క్షణం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.. ఎన్నికలు పూర్తయ్యాక గ్యాస్ ధరలను రూ.1000 కు పెంచిన చరిత్ర బీజేపీదేనని, వారి విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. విమర్శలు చేయడం మానుకోవాలని ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేఖ బాబురావు, జిల్లా అధికారులు,ఇతర మార్కెట్ కమిటీ చైర్మన్లు డైరెక్టర్స్,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో మండలంలోని విద్యార్థులకు ఘన సన్మానం

**నిడమనూరు ప్రభాతవార్త మే 2**



మండలంలోని పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులను మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, మండల ఎంఈఓ లావూరి వెంకన్న నాయక్ శాలువాల తో డైరీలతో, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. మండల్ టాపర్గా వచ్చిన విద్యార్థులను అభినందించారు. మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులు ముకుందాపురం విద్యార్థిని గొట్టిపర్తి శ్రావ్య 556,తుమ్మడం చదివిన విద్యార్థి కుంటి గోర్లగూడెం నందిని, నారమ్మ గూడెం సాత్విక 555,టీ జి ఎం ఎస్ నిడమనూరు చెందిన నవ్య553ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బైరెడ్డి వల్లబ్ రెడ్డి, పోకల కృష్ణయ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్ కు మోస్ట్ ప్రామిసింగ్ స్కూల్ అవార్డు

**రామన్నపేట, మే 2 ప్రభాతవార్త**

వైందం కలంగ్,మలేషియాలో గ్లోబల్ ట్రింఫ్ ఫౌండేషన్ మరియు బ్రిక్స్ ఏషియన్ బిజినెస్ ఆఫ్ కామర్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన గ్లోబల్ బిజినెస్ సమ్మిట్2026 లో రామన్నపేట మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ మోస్ట్ ప్రామిసింగ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డును మలేషియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చేతుల మీదుగా శనివారం నాగార్జున స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు నకిరేకంటి, ప్రిన్సిపల్ రేఖ బెస్ట్ ప్రిన్సిపల్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్ అవార్డు అందుకున్నారు.అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తూ స్కూల్ సిబ్బంది,మిత్రులు అభినందనలు తెలిపారన్నారు.



## డివైడర్లను తొలగించాలి
## ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలి

మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త

నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులలో భాగంగా పట్టణంలో ప్రజలకు ఇబ్బందికరంగా ఏర్పాటు చేసిన డివైడర్లను వెంటనే తొలగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని డివైడర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నుంచి జడ్చర్ల హైవే రోడ్డు విస్తరణ పనులు భాగంగా మిర్యాలగూడ పట్టణంలో నుంచి హైవే రోడ్డు తీసుకెళ్లారని చెప్పారు. దీంతో గతంలో ఉన్న డివైడర్లను తొలగించి ప్రజలకు ఇబ్బందికరంగా ఉండే విధంగా డివైడర్లను ఏర్పాటు చేశారన్నారు. పట్టణానికి సాగర్ రోడ్డు ఒకటే ఉండని రోడ్డుకు ఇటు నుంచి అటుగా వెళ్లేందుకు అనేక యూటర్న్ సెంటర్లో ఉన్నప్పటికీ వాటిని మూసివేశారన్నారు. దీని వల్ల పట్టణ ప్రజలు వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రోడ్డు దాటేందుకు చాలా దూరం తిరిగి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితిలో డాక్టర్స్ కాలనీకి వెళ్లాలంటే చాలా దూరం తిరిగి వెళ్లాల్సి వస్తుందని ఇలాంటి సందర్భంలో కొన్ని సమయాలలో ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. పట్టణంలో ప్రధానంగా నాలుగు సెంటర్లలో నిర్మించిన డివైడర్ను తొలగించాలన్నారు. హనుమాన్ పేటలోని ఎల్ఐసి ఆఫీస్ నుండి సాయిబాబా గుడికి వెళ్లేందుకు ఉన్న సెంటర్ ను నిలుచున్న గాంధీ బొమ్మ వద్ద మున్సిపల్ ఆఫీసుకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లేందుకు ఉన్న సెంటర్ ను, శకుంతల థియేటర్ వద్ద చర్చి రోడ్డుకు వెళ్లేందుకు సెంటర్ ను, టాకా రోడ్డులోని పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద డివైడర్లు తో రాకపోకలను మూసివేశారని,వాటిని వెంటనే తొలగించాలని కోరారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ నాలుగు చోట్ల వాహనదారులు ప్రజలు రాకపోకలు సాగించే విధంగా చూడాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రేమిడాల పరశురాములు, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు పతాని శ్రీనివాస్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు



## మిర్యాలగూడ వార్త



## ద్వితీయ స్థానం సాధించిన జిల్లా బేస్ బాల్ బాలికల జట్టు



మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ చాంపియన్ షిప్ పోటీలు నిజామాబాద్ జిల్లా 7 వ బేటాలియన్ శిక్షణ ప్రాంగణంలో ఇటీవల ముగిసాయి. ఈ పోటీల్లో నల్గొండ జిల్లా బాలికల బేస్ బాల్ జట్టు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి పొందినట్లు జట్టు ప్రతినిధి పాశం నర్సింహా రెడ్డి, బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరావతి సైదులు, జిల్లా సెక్రెటరీ చిర్ర మల్లేష్ యాదవ్ లు శనివారం తెలిపారు. విజేతలకు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కలెక్టర్ చంద్ర శేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు ఎస్పీ రమేష్, జిల్లాక్రీడల అధికారి అక్బర్ అలీ లు అభినందనలు తెలిపి క్రీడా కారులు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కోచ్ లు మోనిక, జోజీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైదులు సేవలు స్ఫూర్తి దాయకం

మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య

మిర్యాలగూడ, మే 2 ప్రభాతవార్త



మిర్యాలగూడ రూరల్ ఎస్సైగా అమరవరపు సైదులు అందించిన సేవలు స్ఫూర్తి దాయకం అని మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య అన్నారు. పోలీస్ శాఖలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏ ఎస్ ఐ, ఎస్ ఐ, గా 37 ఏండ్ల పాటు సేవలందించిన సైదులు పదవి విరమణ పురస్కరించుకొని శనివారం తోటి ఎస్ఐ. లక్ష్మయ్య, ఏ ఎస్ ఐ. రామునాయక్, సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన భవి జీవితం సుఖ ప్రదం కావాలని ఆకాంక్షి ంచారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజా సంక్షేమ కోసం శాంతి భద్రతల పరిరక్షణలో అందించిన సేవలు అనుభవం పోలీసులు అందిపుచ్చు కోవాలన్నారు. పదవి విరమణ అనంతరం కూడా పౌర సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు జానకి రాములు, నాగేశ్వరరావు, రైటర్ సైదానాయక్, కానిస్టేబుళ్లు వనపర్తి మహేష్, శీను,కుంచం సైదులు, రమేష్, కొండల్, నాగరాజు, సోయల్, అరుణ,ఉష, సుజాత, సిబ్బంది జానీ, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

హాలియా, ప్రభాతవార్త, మే 2:



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీ పేరూరు రోడ్డు లోని కె ఎస్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రైతు భరోసా, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, సన్న వడ్లకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, కొత్త రేషన్ కార్డులు, మొదలగు ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో చేపట్టబోయే కొత్త కార్యక్రమాలు అనగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, అల్పాహార పథకం, దివ్యాంగ విద్యార్థులకు మోటర్ వాహనాలు, సహజ సేంద్రియ వ్యవసాయం గురించి అలాగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చేపట్టిన నాటి నుండి హాలియా మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శానిటేషన్ కార్యక్రమాలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, ఎంపీడీవో సుజాత, కమిషనర్ రవీందర్ రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి తులసి కి దళిత రత్న అవార్డు

వేములపల్లి, మే 2ప్రభాత వార్త



మండల కేంద్రానికి చెందిన అంబటి తులసి కి దళిత రత్న అవార్డు వరించింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాల మాసం అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా గురువారం చేసిన దళిత రాసిన అవార్డు దారుల ఎంపికలో ఆమె సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు ఆమె సేవలను గుర్తించిన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవం



హాలియా, ప్రభాతవార్త, మే 2:

హాలియా మున్సిపాలిటీలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి 13వ వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం భగవత్ ఆరాధన, సేవా కాలం, తీర్థప్రసాద గోష్టి, మూలమంత్ర హోమం, నవకల శాభిషేకం, సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం అనంతరం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణోత్సవాన్ని అర్చకులు గోవర్ధన రాఘవాచార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులుకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా శనివారం మహా పూర్ణాహుతి, చక్రస్నానం, మహా కుంభ ప్రోక్షణ, తీగ ప్రసాద వితరణ, సాయంత్రం పురవీధుల్లో స్వామివారి శోభాయాత్రను డప్పు, వాయిద్యాలు నడుమ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, మనాది రవీందర్ శ్రీలత, వెంకటేశ్వర రాజు, పెనుగొండ సుబ్బారావు, రావుల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్

## రైతు పై దాడి

.మాజీ కౌన్సిలర్ పై కేసు నమోదు .

. మే 02 సూర్యాపేట రూరల్, (ప్రభాత వార్త )

రైతుపై దాడి చేసిన ఘటనలో మాజీ కౌన్సిలర్ పై కేసు నమోదైన ఘటన సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన మాజీ కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్ అదే గ్రామంలో కౌలు రైతు కర్నాటి రాజశేఖర్ పై పక్కపక్కనే వడ్ల కల్లాల విషయంలో జరిగిన చిన్న వాగ్వివాదంతో మద్యం మత్తులో రౌడీ షిటర్లను పిలిపించి విచక్షణారహితంగా కొట్టించడంతో రాజశేఖర్ స్పృహ కోల్పోవడంతో ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ లో చెరుకుపల్లి బంగారి నరేష్, ఎల్లుట్ల సతీష్, కొండ సాయి, బచ్చలకూరి శ్రీనివాస్ లతో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కావ్య ర్యాంకు సాధించడం అభినందనీయం

మిర్యాలగూడ,మే 2 ప్రభాతవార్త

ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి పేరు ప్రఖ్యాతలు సాధించిన లావుడి కావ్యను శనివారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలో స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ గోవర్ధన్, యాదగిరిగుట్ట తాసిల్దార్ గణేష్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ లు మాట్లాడుతూ మారుమూల లావుడి తండా నుంచి కష్టపడి చదివి అత్యుత్తమ ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు.542/600 మార్కులు సాధించి జిల్లాలోనే తండాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం గొప్ప పరిణామం అన్నారు. భవిష్యత్తులో ర్యాంకు సాధించిన కావ్య ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాలోత్ రజిని,రవి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రాజాపేట, మే 2 ప్రభాతవార్త**

రఘునాథపురం గ్రామంలో 4వ, తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు పద్మశాలి భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు కార్మికులను శనివారం కోరారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు, కంటి డాక్టరు, ఆర్థోపెడిక్ డాక్టర్స్, పాల్గొంటారని, శిబిరంలో అన్ని రకాల రోగాలకు రక్త పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేస్తారని, మండలంలోని చేనేత, పవర్లూమ్ కార్మికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు కార్మికులను కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో ధర్నా



**రాజాపేట, మే 2 ప్రభాతవార్త**

రాజపేట భారతీయ జనతా పార్టి మండల శాఖ ఆధ్వర్యము లో శనివారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్ సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ఒడ్ల గింజ కేంద్ర ప్రభుత్వం కొనడానికి సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు 500 బోనస్ ఇస్తానని హామీ ఇచ్చి కేవలం సన్న వడ్లకే ఇస్తనని మాట మార్చిందన్నారు. రైతు బందు కూడ ఇవ్వడం లేదని, రైతులు దళారుల వద్ద 5రూపాయలు వడ్డీకి తెచ్చి పండించిన పంటను ఐకెపి కేంద్రంలో విక్రయించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అమ్ముకోవడంకి ఐకేపీ కేంద్రానికి తీసుకొస్తే కొర్రీలు పెట్టడంతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోకపోతే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తూ ఆర్. ఐ. నర్సిములు ద్వారా తహసీల్దార్ వల్లపు ప్రదీప్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం. పి. టి.సి. దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, మెందు భగవాన్ రెడ్డి, సాధన బోయిన శంకర్, బూర్గు శేఖర్ రెడ్డి, అంకతి భాస్కర్, బొంగొని నరసింహులు,బెడిద కృష్ణ, చిగుళ్ల బీరయ్య,ఐరేణి శ్రీధర్, రేగొండ మాదవులు, పారుపల్లి సంజీవ రెడ్డి, సంగెమ్ వేణు,దిడ్డి సత్తయ్య,ఎం డి కాజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో రసాభస.....



**. ఆలేరు మే 2 ప్రభాతవార్త :**

ఆలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం ఉద్రిక్త వాతావరణంలో జరిగింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జిల్లా స్థాయి అధికారుల నివేదికను ప్రజా ప్రతినిధులకు వివరించేందుకు ప్రయత్నిస్తుండగా, ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఆయన ప్రసంగాన్ని అడ్డుకున్నారు. నినాదాలతో సమావేశం కొద్దిసేపు రసాభసగా మారింది. పరిస్థితిని నియంత్రించేందుకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జోక్యం చేసుకుని కార్యకర్తలు, సర్పంచ్‌లను శాంతింపజేయడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ, కాంగ్రెస్ శ్రేణులు ఆయన మాటలను వినకుండా మల్లన్న ప్రసంగాన్ని అడ్డుకోవడం కొనసాగించారు. ఈ ఘటనతో సమావేశంలో ఉద్రిక్తత నెలకొనగా, కొంతసేపు అంతరాయం కలిగింది. తీన్మార్ మల్లన్న మరింత ఘాటుగా స్పందిస్తూ, "ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారుడి ఇంటి తలుపు తట్టాలి అన్న ఉద్దేశంతో మాట్లాడుతున్నాను.ఇది రాజకీయసభ కాదు, ప్రజాపాలన ప్రజల కోసం జరుగుతున్న కార్యక్రమాన్ని అడ్డుకోవడం బాధ్య తా రాహిత్యం. నినాదాలతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే ప్రయత్నాలు ఎంత చేసినా ఫలించవు. ప్రజల హక్కుల గురించి మాట్లాడితే అడ్డుకోవడం అనేది ప్రజలను అవమానించడం వంటిది. ఇక్కడ రాజకీయం చేయాలనే ఉద్దేశంతో గందరగోళం సృష్టించడంసరైందికాదు," అని తీవ్రంగా మండిపడ్డారు.

# సామూహిక పారాయణం....

**రాజాపేట, మే 2 ప్రభాతవార్త**

మాఘ పూర్ణిమ పురస్కరించుకొని రాజాపేట మండల కేంద్రంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక పారాయణం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ప్రతి నెల పున్నమి రోజు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా జై శ్రీమన్నారాయణ భక్త బృందం సభ్యురాలు బిర్రు లక్ష్మి నివాస గృహంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారి ముందు సామూహిక సహస్ర పారాయణ కార్యక్రమాలు చేశారు. విష్ణు, లలితా సహస్ర పారాయణం, గోవింద నామాలు, సామూహికంగా నిర్వహించగా జై శ్రీమన్నారాయణ భక్త బృందం తో పాటు సమీప నివాస మహిళలు కూడా పాల్గొన్నారు. మంగళ హారతి తో అమ్మవారిని కొలిచి తీర్థ ప్రసాద వితరణ చేశారు.

# యజ్ఞంలా కోతుల నివారణకు జగదీష్ కృషికి శోభ గానం తోడు

**రాజాపేట, మే 2 ప్రభాతవార్త**



రాజపేటకు చెందిన ప్రముఖ వ్యాపారి, ఆధ్యాత్మిక సేవ సంపన్నుడు మార్త జగదీశ్వర్ రైతులు, ప్రజల కష్ట, నష్టాలకు కారణమైన కోతుల బెడద నిర్మూలనకు నడుము బిగించగా ప్రముఖ గాయని పబ్బోజు శోభారాణి తనదైన శైలిలో పాలుపంచుకుంటున్నారు. ప్రత్యేకంగా ఒక పాటను రచించి తానే పాడిన ఈ పాటకు ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. ధర్మ, కర్మ, పుణ్యభూమి దేశంలో రైతుల స్వేదంతో రాస్తున్నట్టు పాటను ప్రారంభించారు. మనుషుల ప్రాణాలు జీవనం కొనసాగించేందుకు రైతులు శ్రమిస్తుండగా రక్తాన్ని చెమట చేసి రైతు కుటుంబం పండిస్తున్న పంటలు కోతుల వల్ల నాశనమైపోతున్నాయని, ఇలాగే కొనసాగితే సేద్యపు భూములన్ని బీడు భూములుగా మారనున్నాయని పాటలో ఆవేదనతో చెప్పారు. దేవుని స్వరూపాలుగా పుట్టిన కోతులు నాశకులుగా మారడం, రైతులను బిక్షకులుగా చేసే పరిస్థితులు తీసుకొస్తున్నాయని శోభ పాటలో ఆందోళన చెందారు.

**వేదిక ఏమైనా వాదం ఒక్కటే :**

మానవజాతి మనుగడను సవాల్ చేస్తూ వానర జాతి చేస్తున్న విధ్వంసం పట్ల ప్రతి ఒక్కరూ తోచినంత సహాయ సహకారాలు చేయాలంటూ సమస్య శాశ్వతంగా రూపుమాపే విధానంకు చేయూతనివ్వాలని సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు మార్త జగదీశ్వర్ కోరుతున్నారు. అనేకమంది రైతులు పడుతున్న ఇబ్బందులు ప్రత్యక్షంగా పరోక్షంగా చూసి చలించిన ఆయన ఎక్కడ ఏవిధమైన సభలు సమావేశాలు జరుగుతున్నప్పటికీ ఆహ్వానం ఉన్న లేకున్నా కోతుల బెడద నివారణకు ఉపన్యసిస్తూ ప్రజలను ఆలోచింపజేస్తున్నారు. విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కోతుల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ నివారణకు కృషి చేయాలని జగదీశ్ వినతి పత్రం అందజేశారు. పట్టువదలని విక్రమార్కుడిలా ప్రతిరోజూ కొద్ది సమయాన్ని కోతుల నివారణ కోసం ఆలోచిస్తూ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేస్తూ, జగదీశ్వర్ నిత్యం రైతుల కోసం పోరాడుతూనే ఉన్నారు.

# చల్లూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సత్కారం,

**రాజాపేట మే 2 ప్రభాతవార్త**

చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ ఏడాది పరీక్షలకు హాజరైన 28 మంది విద్యార్థులు 28 మంది ఉత్తీర్ణులు కావడంతో పాఠశాల 100 శాతం ఫలితాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం కూడా పాఠశాల 100 శాతం ఫలితాన్ని సాధించడం ప్రత్యేకత.ఈ పాఠశాలకు చెందిన జి. స్రవంతి 600 మార్కులకు 567 మార్కులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానం, జిల్లా స్థాయిలో ఎనిమిదో స్థానం సాధించింది.అలాగే పాఠశాల నుండి మొత్తం 9 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. వారు: ఎస్. వైష్ణవి - 551, ఎస్. అక్షయ - 548, కె. భూలక్ష్మి - 529, ఎస్. అక్షిత - 529, జి. భరత్ కుమార్ - 527, కె. చైతన్య - 517, జి. అరవింద్ - 505, జి. మనోజ్ రెడ్డి - 503 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీమగాని రూప బాల నర్సయ్య దంపతులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. వసంత, ఉపాధ్యాయులు పీ. రాజు, ఏ. సత్తి రెడ్డి, కె. రమేష్, జి. సుశీల, టీ. వీరభద్రం, కె. అమరేందర్ రెడ్డి, కె. నామ్‌దేవ్, కె. వరలక్ష్మి, డి. కృష్ణవేణి, డి. వినయ్ కుమార్, ఏ. సారంగపాణి విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను సర్పంచ్, అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత, తల్లిదండ్రుల సహకారంతో ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ విజయంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




# మండల టాపర్‌కు సన్మానం

**రాజాపేట, మే 2 ప్రభాతవా**



దూది వెంకటాపురం ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి ఫలితాలు అమ్మాయిల వల్ల రావడంతో పాటు మార్కుల వరద పారింది. ఫిజికల్ ఎడ్యుకేషన్ మధు విద్యార్థులకు నేర్పిన క్రమశిక్షణ, ఆటలతోపాటు విద్యపై ఆసక్తి పెంచడం వల్ల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషి ఫలితంగా చక్కటి ఫలితాలు వచ్చాయి. 29 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలో హాజరై నూరు శాతం ఉత్తీర్ణతతో గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ఇదే పాఠశాలకు చెందిన గొల్లెన తేజస్విని 564 మార్కులతో నిలిచింది. 8 మంది విద్యార్థులు గుల్లెన తేజస్విని, సంజన, సుస్మిత, ప్రసన్న, మధుప్రియ, శ్రీలేఖ, నవనీత, వర్షిత్ , మహాలక్ష్మి లు 500 మార్కులకు పైగా దక్కించుకొని ప్రత్యేక స్థా నాన్ని సంపాదించుకున్నారు. డీఈవో సత్యనారాయణ ఎంఈఓ రమేష్ ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రైవేటు పాఠశాలలకు పంపొద్దని చక్కటి విద్యాబోధన క్రమశిక్షణ ఫలితాలను అందిస్తున్న వెంకటాపురం ఉన్నత పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. 500 మార్కులకు పైగా సాధించిన 9 మందిలో 8 మంది అమ్మాయిలే కావడం విశేషం.

# హత్య పై కేసు నమోదు



**రాజాపేట మే 2 ప్రభాతవార్త**

రాజపేటలో జరిగిన దారుణ హత్యపై కేసు నమోదు అయింది.. మే 1 వ, తేది శుక్రవారం యువకుడి మధుని అతని స్నేహితుడు నాని హత్య చేసినట్లు ఆరోపణలతో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు తాళ్లపల్లి భరత్ (28), వృత్తిరీత్యా డ్రైవర్, స్వగ్రామం రాజపేట కాగా ప్రస్తుతం హైదరాబాద్ మోలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివసిస్తున్నాడు. ఇతనికి తమ్ముడు తాళ్లపల్లి మధు (25) ఉన్నాడు. మధు పెయింటర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు.భరత్ తన ఫిర్యాదులో తెలిపిన ప్రకారం తమ తల్లిదండ్రులు చాలా సంవత్సరాల క్రితమే ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వలస వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. 2019లో కరోనా లాక్‌డౌన్ సమయంలో కుటుంబ సభ్యులు రాజపేటకు తిరిగి వచ్చి, రాజపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీకి ఎదురుగా కొత్త కాలనీలో ఒక చిన్న ఇల్లు నిర్మించుకున్నారు. ఆ ఇల్లు ఒక్క గది మాత్రమే ఉండడంతో తల్లిదండ్రులు, తమ్ముడు మధు అక్కడే ఉండగా, భరత్ తన భార్యతో కలిసి అద్దె ఇంట్లో నివసించేవాడు. ఏడాది క్రితం మధు ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లగా, తల్లిదండ్రులు కూడా అతనితో కలిసి అక్కడే ఉండసాగారు. ఇటీవల పదిహేను రోజుల క్రితం భరత్ కూడా తన భార్యతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం మధు తన స్నేహితుడు నాని ఆహ్వానం మేరకు రాజపేటకు వచ్చాడు.తదుపరి రోజు మధు, అతని స్నేహితుడు జిడ్డు నాని, బంధువు నవీన్ కలిసి హైదరాబాద్‌కు వెళ్లి కొన్ని దుస్తులు తీసుకుని తిరిగి రాజపేటకు చేరుకున్నారు. ఏప్రిల్ 30వ, తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో మధు తన తల్లితో ఫోన్‌లో మాట్లాడి, తాను జిడ్డు నానితో కలిసి రాజపేటలో ఒక ఇంటిలో పెయింటింగ్ పనులు చేస్తున్నట్లు తెలిపాడు. జిడ్డు నాని, మధుతో చాలా కాలంగా స్నేహం ఉందని పేర్కొన్నారు.అయితే మే 1వ, తేదీ శుక్రవారం మధ్యాహ్నం సుమారు 1:40 గంటల సమయంలో జిద్దు నాని, మధు మధ్య ఏదో విషయంపై గొడవ చోటుచేసుకుని, ఆగ్రహంతో నాని పారతో మధుపై దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని తాళ్లపల్లి బబ్లు అనే వ్యక్తి ఫోన్ ద్వారా భరత్‌కు తెలియజేశాడు.ఈ సమాచారం అందుకున్న వెంటనే భరత్ తన తల్లిదండ్రులు, భార్యతో కలిసి రాజపేటకు చేరుకుని, తమ ఇంట్లో మధు మృతదేహాన్ని గుర్తించారు. హత్యకు గల కారణాలు ఇప్పటికీ తెలియరాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిపై కేసు నమోదు చేశారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## రైతు ముంగింట్లో శాస్త్రవేత్తలు విత్తనాల ఎంపిక

**ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన**

**తిరుమలగిరి మే 2 ప్రభాతవార్త.**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ఖిరైతు ముంగింట్లో శాస్త్రవేత్తలుఖి కార్యక్రమాన్ని తిరుమలగిరి మండలంలోని తొండ రైతు వేదికలో శనివారం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పి జె టి ఎ యు) వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో, హుజూర్ నగర్ నియోజకవర్గ రైతు విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు తొండ రైతు వేదికలో రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ కీటక శాస్త్రవేత్త ఎ. రాములమ్మ మాట్లాడుతూ, వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు విత్తన రకాల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియాను మితిమీరి వాడటం వల్ల నేల సారం దెబ్బతింటుందని, ఇది భవిష్యత్తులో దిగుబడిపై



తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. రసాయన పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన వరి వంగడాల సాగు, సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి పద్ధతులపై రైతులకు వివరించారు.

మండల వ్యవసాయ విస్తరణ అధికారి కె. వెంకటరెడ్డి మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వాడుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగును ప్లాన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొండ గ్రామ సర్పంచ్ స్వాతి భాస్కర్, ఉపసర్పంచ్ జి. వెంకన్న, శాస్త్రవేత్త బి. భవ్య రైతులు పాల్గొన్నారు

## అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడమే లక్ష్యం

**సూర్యాపేట, మే 02, ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడమే లక్ష      ్యంగా అధికారులు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశం కోదాడలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు శానిటేషన్, త్రాగు నీరు, విద్యా, వైద్యం లపై అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు చేశామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు అవుతున్నాయా లేదా అని అధికారులు మానిటరింగ్ చేస్తూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి ఏ విధంగా పరిష్కారం చేయాలనేది కార్యచరణ తో ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని ఆదేశించారు..గ్రామాల అభివృద్ధి కొరకు గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి వినతులు స్వీకరించాలని తెలిపారు.. పోలీస్, రమణా శాఖ ద్వారా అరైవ్ ... అలైవ్ కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రతపై కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. క్రైమ్ కంటే రహదారి ప్రమాదంలో చాలామంది మరణిస్తున్నారని ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో జరగనున్న రైతు వారం,



సంక్షేమ వారోత్సవాలు, చైల్డ్ సేఫ్టీ, నో డ్రగ్స్, వ్యవసాయం, యువజన సర్వీసులు, విద్య, మహిళలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఉన్నాయని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు. అనంతరం కోదాడ నియోజకవర్గం లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఫోటోతో కూడిన మెమొంటో మండలం వారీగా ,అందించారుఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, డీఎఫ్ ఓ సతీష్, ఆర్డీవో సూర్యనారాయణ ఎస్సీ డీడీ దయానందరాణి మున్సిపల్ కమిషనర్ రమాదేవి అడిషనల్ పిడి సురేష్, అన్ని శాఖల జిల్లా ధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

## పట్టణ ప్రగతి 99 రోజుల ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం

**సూర్యాపేట, మే 2 (ప్రభాతవార్త)**

:ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ నియోజకవర్గ స్థాయి ప్రణాళికపై సమీక్ష సమావేశం శనివారం సూర్యాపేట పట్టణంలోని రవి మహల్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ కార్యదర్శులు, మండల అధికారులు, సూర్యాపేట పట్టణ కౌన్సిలర్లు, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఆర్డీవో వేణు మాధవరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తదితరులు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వద్దకు చేరేలా చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, వ్యవసాయ బోర్లు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం తదితర పథకాలపై ఆయా శాఖల అధికారులు చదివి వినిపించారు. ప్రజలకు



చేరువగా సేవలు అందించేందుకు రూపొందించిన 99 రోజుల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నడుస్తుందన్నారు. ముఖ్యంగా మౌలిక వసతులు, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజ్ వంటి అంశాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి విభాగం తమకు కేటాయించిన పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ శిరీష, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

### పదవ తరగతిలో మండల స్థాయి ప్రథమ, ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

**ఆత్మకూరు ఎం మే 2 ప్రభాతవార్త**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానంలో సాధించిన విద్యార్థులకు సర్పంచ్ బీసు ధనలక్ష్మి      ్మ చందర్ గౌడ్ నగదు ప్రోత్సహం అందజేశారు. 2025, 2026 సంవత్సరంలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన ప్రథమ స్థానంలో ది గోజు విష్ణు ప్రసాద్, ద్వితీయ స్థానంలో యాస సుధాకర్ రెడ్డి లకు నగదు కోసం అందజేశారు. ఉన్నత విద్యలో రాణించి ఉన్నత పదవులు పొందాలని గ్రామానికి మంచి



గుర్తింపు తీసుకురావాలని ఆమె ఆకాంక్షి      ంచారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, గ్రామ కార్యదర్శి అంబోజు శేఖర్ ,వార్డ్ మెంబర్లు లోడి సోములు, బూడిద శేఖర్, రాగటి మచ్చగిరి, గడ్డం సతీష్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ యాస బుచ్చిరెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, ది గోజు లలిత,




## తిమ్మాపురం భవన నిర్మాణ కార్మిక యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**జాజిరెడ్డిగూడెం, మే 02 (ప్రభాత వార్త):**



తిమ్మాపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక యూనియన్ సమావేశం శనివారం నిర్వహించగా, యూనియన్‌కు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోడెబోయిన నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడిగా బొడ్డు మధు, కార్యదర్శిగా సోనబోయిన రాము, ప్రధాన కార్యదర్శిగా మద్ది రాజయ్య, కోశాధికారిగా అనుమలాపురి మధు ఎంపికయ్యారు. అలాగే సలహాదారుగా ఆదే మురళి, గౌరవ అధ్యక్షుడిగా నాగెల్లి రాజారాం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం నాగెల్లి రాజారాం ఆధ్వర్యంలో నిర్వహించబడగా, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుంగతుర్తి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా



**తుంగతుర్తి . మే 2. ప్రభాతవార్త**

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని డీఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్, వంద పడకల ఆస్పత్రి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. తుంగతుర్తిలో ఏదో చేయాలని తపన తనలో ఉందని ఖచ్చితంగా చేసి తీరుతానన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై డీఈఓ అశోక్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం మొదలుకాకముందే అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ నుంచి ధాన్యాన్ని తుంగతుర్తి మండలంలోని వెంపటి, గొట్టిపర్తి గ్రామాలకు తరలించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారులు, నిర్వాహకులు కుమ్మక్కై ధాన్యాన్ని తరలించడం సరైన కాదన్నారు. వెంటనే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఎమ్మెల్యే సామేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీక్షకు రాని పంచాయతీ కార్యదర్శులు, హాస్టల్ వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ యాదగిరికి తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గైర్హాజరైన వారిపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. అనంతరం పది ఫలితాల్లో నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో ప్రతిభ చాటిన విద్యార్థులను ఎమ్మెల్యే సామేలు ప్రశంసాపత్రం అందించి శాలువాలతో సన్మానించారు. కష్టపడి చదువుతూ ఉన్నత విద్యల్లో రాణించాలని!!ఉన్నత స్థాయిని అధిరోహించాలని ఆకాంక్షి      ంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, డీపీఓ, నియోజకవర్గ స్పెషలాఫీసర్ యాదగిరి, డీఈవో అశోక్, డీఎస్పీ ప్రసన్నకుమార్, మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సీడీపీఓ శ్రీజ, ఏడీఏ రమేష్ బాబు, వివిధ మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఆలేరు, మే 2 (ప్రభాతవార్త):

కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధి దిశగా రేవంత్ సర్కార్ ముందుకెళ్తోందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. శనివారం ఆలేరు పట్టణంలోని ఇమ్మిడి నరసింహారెడ్డి గార్డెన్స్‌లో "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం డీఆర్డీఓ నాగిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్‌ను ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఆరంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన పలువురు లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రభుత్వ పథకాల వల్ల తమ జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల



సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుని అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని చెప్పారు. ప్రతి అర్హుడికి పథకాల లబ్ధి అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" ద్వారా గ్రామాల్లో అట్టడుగు వర్గాలకు పథకాలు చేరుతున్నాయా అనే అంశంపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రైతు భరోసా, రైతు బీమా, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సేవలు వంటి పథకాల అమలుపై సమీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు. మహిళలను ఆర్థికంగా బలపరచి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఐకేపీ మహిళా సంఘాలకు ఎక్కువగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించినట్లు తెలిపారు.

గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం పరిస్థితులు మెరుగుపడ్డాయని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో సుమారు 15 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి, 22 వేల మందికి పైగా పిల్లల పేర్లు చేర్చినట్లు తెలిపారు. రేషన్ కార్డు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. గత పదేళ్లలో అందని నిధులను ఈ రెండేళ్లలో తీసుకువచ్చామని, సంక్షేమం పేదల కోసం ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. పార్టీ భేదాలు పక్కనబెట్టి అభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, యాదగిరిగుట్ట చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ వి. ఆంజనేయులు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జగన్, ఏ డి ఏ వెంకటరమణారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్,జిల్లా నీలం పద్మ, వట్టిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా దిగుమతి చేసుకోవాలి.

ఆలేరు మే 2 ప్రభాతవార్త :

రైతులు పండించిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా దిగుమతి చేసుకోవడం మిల్లుల బాధ్యత అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి లు స్పష్టం చేశారు శనివారం ఆలేరు పట్టణంలో మల్లికార్జున రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లుకు ధాన్యం లోడ్‌తో వచ్చిన లారీలను పరిశీలించిన వారు, అన్లోడింగ్ ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యంపై ఆరా తీశారు. లారీలను సమయానికి



అన్లోడ్ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. ఈ నేపథ్యంలో మిల్లు యజమానితో ఫోన్ ద్వారా మాట్లాడి కారణాలను అడిగి తెలుసుకున్నారు. హమాలీలు తక్కువగా ఉండటంతోనే అన్లోడ్ పనుల్లో ఆలస్యం జరుగుతోందని మిల్లు యజమాని వివరించారు. దీనిపై స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ వెంటనే తగిన సంఖ్యలో హమాలీలను నియమించాలని, మిల్లుకు వచ్చే ప్రతి లారీని అదే రోజు అన్లోడ్ చేసి పంపించాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్,కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్, మాజీ ఎంపీపీ గందమాల అశోక్, మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్,వట్టిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమికురాలిని బ్లాక్ మెయిల్ చేసి రెచ్చగొట్టినందుకే హత్య

రాజాపేట, మే 2 ప్రభాతవార్త

జిడ్డు నాని ప్రేమికురాలిని తాళ్లపల్లి మధు అనే వ్యక్తి బ్లాక్మెయిల్ చేసి రెచ్చగొట్టినందుకే మధును జిడ్డు నాని హత్య చేసినట్లు డి.ఎస్.పి శ్రీనివాస్ నాయుడు తెలిపారు. పూర్తి విచారణ అనంతరం ఆయన సీఐ భాస్కర్ ఎస్సై లింగారెడ్డిలతో కలిపి మీడియా సమావేశం శనివారం నిర్వహించారు. హత్యకు కారణాలను వివరించారు. తాళ్లపల్లి మధు అతను తన తల్లి తండ్రులతో మోలాలి, హైదరాబాద్ లో నివాసం



ఉంటూ అప్పుడప్పుడు రాజాపేట కి వస్తుండే వారిని, కాగా మధు కి చాలా కాలం గా అతని ఇంటి దగ్గర గల జిడ్డి నాని అలియాస్ వెంకటేష్ తో పరిచయం అయ్యి ఇద్దరు కలసి తిరిగేవారు. కలిసి పెయింటింగ్ పనికి వెళ్ళేవారు. నాని మరొక అమ్మాయి ఇద్దరు ప్రేమించు కుంటున్నారు. తాళ్లపల్లి మధు నాని



ప్రేమిస్తున్న అమ్మాయికి ఫోన్ చేసి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడాడు అని ఆ అమ్మాయి నాని కి చెప్పగా ఎలాగైనా మధు ని అడగాలని నాని మధుకి ఫోన్ చేసి రాజాపేట లో పెయింటింగ్ పని ఉన్నదని చెప్పి మధు ను రాజాపేట కి రమ్మని చెప్పగా, మూడు రోజుల క్రితం మధు రాజాపేట కి వచ్చాడు. గురువారం రోజున రాత్రి మధు, నాని ఇద్దరు కలసి మద్యం త్రాగుతున్నప్పుడు తన లవర్ కి ఎందుకు ఫోన్ చేశావ్ అని నాని అడుగగా మద్యం మత్తులో ఇష్టం వచ్చినట్లు మధు మాట్లాడగా ఇద్దరు గొడవపడినారు. మధు నాని ని బాటిల్ తో కొట్టినాడు . ఈ విషయాన్ని మధు మనస్సు పెట్టుకొని ఏమైనా చేయకపోతే వాడే నన్ను ఏదో రోజు చంపుతాడు అని అనుకుని అతన్ని ఎలాగైనా చంపాలని అనుకొని 1వ, తేదీ మధ్యాహ్నం 1:40 గంటలకు మధు వాళ్ళ ఇంటికి నాని వెళ్లగా అక్కడ మధు తో పాటు అతని పెద్దమ్మ కొడుకు మహేష్, అతని ఫ్రెండ్ యోగేశ్వర్ కలిసి భోజనం చేస్తుం డగా, మధు నానిని చూసిన మధు , ఎందుకురా మళ్ళీ నా దగ్గరకి వచ్చినవు, అంటూ అని రెచ్చగొట్టేలా మాట్లాడే సరికి, నాని కి విపరీతమైన కోపం వచ్చింది. అదే కసిలో మధు వాళ్ళ ఇంటి ముందు మూలకున్న ఇనుప పార కనిపించగా, దాన్ని అందుకుని మధు తలపై రెండు మూడు దెబ్బలు గట్టిగా కొట్టి హత్య చేసినాడు. ఈ విషయం పై హత్య నేరం, ఎస్సీ / ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ అనంతరం నిందితుని శనివారం అదుపు లోని కి తీసుకొని కోర్టు కు తరలించగా కోర్ట్ ముద్దాయి నాని ని రిమాండ్ విధించారు . ఈ కేసు ను డీ. ఎస్. పి శ్రీనివాస్ నాయుడు దర్యాప్తు చేస్తున్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

రాజాపేట, మే 2 ప్రభాతవార్త

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు రంగ నరేష్ అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా పాముకుంట గ్రామం లో వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ రంగ నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ లను అందరూసద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఇలాంటి కార్యక్రమం వలన అందరికీ వైద్యం అందుతుందని పేర్కొన్నారు. బిపి,, షుగర్,క్యాన్సర్,టీబీ పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 149 మందికి టీబి స్క్రీనింగ్ చేశారు అందులో 111మందికి ఛాతి ఎక్సరే తీశారు. ఈ కార్యక్రమం లో మండలవైద్యధికారి డాక్టర్ మోసెస్ రాజ్, హెల్త్ ఎక్స్టెంషన్ ఆఫీసర్ భీకు నాయక్, సూపెరవైసర్ విజయలక్ష్మి, చైతన్య, ఉషారాణి,హెల్త్ అసిస్టెంట్లు ఉపేందర్, సులోచన జిల్లా టీబి సూపెర్వైసోర్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ నటేష్, ఎక్సరే టెక్నీషియన్ ఉమేష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

తుర్కపల్లి, మే 2 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ధరావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ ఎండి జమీల్ డి ఓ ఏ మాట్లాడుతూ వాసవి ఐ హాస్పిటల్ వలిగొండ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామంలోని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## పదవ తరగతి లో ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్



తుర్కపల్లి ,మే 2 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం జేతురామ్ తండా, సంగ్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని 15 మంది పదవ తరగతి విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించడంతో అందులో భూక్య హిందూ 567 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది.సునావత్ నందు భూక్య సిరి మల్లిక, భూక్య మేఘన, రుణావత్ చరణ్, భూక్య విజయ్, రుణావత్ మజ్ను, భూక్య ధనుష్, లకావత్ విజయ్, భూక్య భాషా, భూక్యనందిని, భూక్యమన్సింగ్, రుణావత్ రక్షిత, లను గ్రామ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్య ద్వారా మాత్రమే మన బతుకులు బాగుపడతాయని అది నేను బలంగా నమ్ముతానని ఇక్కడ తల్లిదండ్రులు నిరక్షరాశులు కావడం చేత పిల్లల్ని పట్టించుకునే నాధుడు లేదని అందుకే వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని అత్యంత స్థానంలో తీర్చిదిద్దడమే నా లక్ష్యమని అన్నారు

## డిప్యూటీ తహశీల్దార్ బదిలీ బాధాకరం

తల్లాడ, మే 02, ప్రభాతవార్త

తల్లాడ డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ రెహమాన్ బదిలీ కావడంతో తహశీల్దార్ కార్యాలయంలో శనివారం సాయంత్రం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ టి. కరుణాకరరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఉద్యోగమంటే కత్తి మీద సాములాంటిదని, డిప్యూటీ తహశీల్దార్‌గా రెండు నెలల వ్యవధిలోనే అటు ప్రజలు, ఇటు ఉద్యోగులు మన్ననలు పొందడంతో రెహమాన్ చేసిన కృషి అభినందనీయం అని కొనియాడారు. సన్మాన గ్రహీత రెహమాన్ మాట్లాడుతూ రెండు నెలల వ్యవధిలోనే తాను దిటిగా పనిచేశానని తనకు తహశీల్దార్‌తో పాటు సిబ్బంది తమపై చూపిన అభిమానాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు అప్రమత్తత అవసరం

### సిహెచ్ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ.

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త,మే2:** వ్యవసాయ రైతులు, ప్రజలు విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ సూచించారు. "99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, టీజీఎన్పీడీసీఎల్ ఎస్ఈ బిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ రైతులు పంపుసెట్లు, విద్యుత్ మోటార్లు, ఇనుప పైపులను జాగ్రత్తగా వినియోగించాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన తీగలను తాకకూడదని హెచ్చరించారు. ఇంటి వద్ద



జి.ఐ వైర్లపై తడి బట్టలు ఆరవేయడం ప్రమాదకరమని తెలిపారు. ఎస్ఈ బిక్షపతి మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు మార్చడం, విద్యుత్ స్తంభాలు ఎక్కడం వంటి పనులు చేయరాదన్నారు. కరెంట్ షాక్ సంభవించినప్పుడు నేరుగా తాకకుండా విద్యుత్ ప్రవహించని వస్తువులతో బాధితుడిని వేరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, డీఈపీ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ ఆసియా షహీన్, డీఎస్పీ రవీందర్, డిపిఆర్ఓ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించడమే ప్రజా పాలన లక్ష్యం

### సిహెచ్ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే 2 :** ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లాలని సూచించారు. "99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక"లో భాగంగా శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ఆర్డీవో వెంకటేష్ అధ్యక్షత వహించగా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా శాఖల అధికారులు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన పనులు, సాధించిన ప్రగతిని పవర్‌పాయింట్ ద్వారా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మహేందర్ ఆదేశించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ మాట్లాడుతూ పట్టణంలో రెండు కొత్త బోర్‌వెల్స్ తవ్వించామని, ఆరు బోర్‌వెల్స్ మరమ్మతులు చేశామని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల గౌరవంతో మెలగాలి

### ములుగు జిల్లా పోలీస్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,మే2:** బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, మహిళలపై హింస, పిల్లల భద్రత, సైబర్ భద్రత, లింగ సమానత్వం,స్త్రీ వివక్షత నిరోధంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ములుగు జిల్లా పోలీసులు సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో ఆరు రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో



భాగంగా శనివారం భరోసా కేంద్రం సిబ్బంది పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మల్లూర్, మంగపేట, బోర్ నర్సాపూర్, ఏటూరు నాగారం బస్ స్థానం, కొండపర్తి గుత్తి కోయా ప్రాంతాల్లో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు చట్టపరమైన హక్కులు, బాల్యవివాహాల దుష్పరిణామాలు, మహిళలపై హింసను నిరోధించే మార్గాలు,సైబర్ భద్రత వంటి అంశాలపై వివరణ ఇచ్చారు.అలాగే భరోసా కేంద్రం ద్వారా బాధితులకు అందించే మానసిక, వైద్య, న్యాయ సహాయంపై వివరించారు. ఈ సందర్భంగా మహిళల పట్ల గౌరవంతో మెలగాలని, సమాజంలో సమానత్వాన్ని కాపాడాలని పోలీసులు పిలుపునిచ్చారు.

# వేద పాఠశాలలో చేరండి.... వేదం నేర్చుకోండి

### అన్ని కులాల వారికి వేదం నేర్పిస్తాం ఆర్థికంగా సహకరించండి

### మునావత్ లక్ష్మీ రామ్ మహారాజ్

**కొండమల్లేపల్లి మే 2 ప్రభాత వార్త** హిందువుల పిల్లలకు కులాలకు అతీతంగా వేదం( స్మార్తం) నేర్పిస్తామని సద్గురు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ వేద విద్యాలయం నిర్వాహకులు మునావత్ లక్ష్మీరాం మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ పెద్దలు, రాజకీయ ప్రముఖులు అంగరంగ వైభవంగా ఆలయాలను నిర్మిస్తున్నారని, అట్టి ఆలయాలకు నిత్యం పూజలు నిర్వహించేందుకు పురోహితులు లేకపోవడం తమను కలిచివేసిందన్నారు. అందుకే అన్ని కులాల వారికి వేదం( స్మార్తం) విద్యను అందజేసి హిందువుల సంస్కృతి సంప్రదాయాలను భావితరాల వారికి అందించాలని కృషి చేస్తున్నాను అన్నారు. 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల లోపు 5వ తరగతి పూర్తి చేసి తెలుగులో చక్కగా రాయగల, మాట్లాడగల నైపుణ్యం ఉన్న హిందూ విద్యార్థులకు ఉచితంగా వేద విద్యను నేర్పిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ వేదం నేర్చుకోవడానికి మూడు సంవత్సరాల కాలం పడుతుందన్నారు. వేద విద్యలో పట్టా పొందిన పురోహితులచే వేద విద్యను అందించడం జరుగుతుందన్నారు. కొండమల్లేపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వేద విద్యను పూర్తి చేసుకుంటే పెళ్లిలు, నోములు, వ్రతాలు, ఆలయాలలో పూజలు, శుభకార్యాలు నిర్వహించవచ్చునన్నారు. వేద పాఠశాల నిర్వహణ ఖర్చుతో కూడుకున్నదని దాతలు తమ వంతుగా సహకరించి పేద విద్యార్థులకు వేద విద్యను అందించడానికి ఆర్థికంగా చేయూతనివ్వాలని కోరారు. కొండమల్లేపల్లి పట్టణంలోని చింతచెట్టు తండా రోడ్డులో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆధ్యాత్మిక ధర్మక్షేత్రంలో వేద పాఠశాల నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 0 2



నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలను నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల అనంతరం శుక్రవారం నిర్ణయించిన ముహూర్తం మేరకు ధ్వజస్తంభ ప్రతిష్టాపన భక్తుల భగవన్నామ స్మరణల మధ్య ఘనంగా నిర్వహింపబడినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయంలో నూతన ధ్వజ స్తంభానికి దాతగా నిలిచిన యాద వెంకన్న సునీత, సచిన్ కుటుంబ సభ్యుల దాతృత్వంతో గ్రామ ప్రజలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, మేకల రాజిరెడ్డి,పసునూరి శ్రీనివాస్, దోసపాటి విష్ణుమూర్తి, పుల్లెంల మహేష్, పుల్లెంల వెంకట్,నడింపల్లి మహేష్, నడింపల్లి నరేష్, దుబ్బాక శ్రీధర్, బండారు శ్రీనివాసులు, పుర ప్రముఖులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆద్యంతం జైశ్రీరామ్ జై హనుమాన్ అనే నినాదాలతో పరిసరాలు మారుమ్రోగాయి .

# ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం



**చిట్యాల రూరల్, మే 02, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం తరుపున గ్రామానికి చెందిన శ్రీభూసమేత తిరుమలనాథ స్వామి దేవస్థానం చైర్మన్ ఒర్సు రాజ్‌కుమార్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాడు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా పంచాయతీ పరిధిలో జరిగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ. 10,016 ఇస్తానని హామీ ఇచ్చారు. హామీ ప్రకారం ఆడపిల్లల పెళ్లిళ్లకు నగదును అందజేస్తున్నారు. కాగా గ్రామానికి చెందిన గుంటోజు నగేష్ కుమార్తె వివాహానికి సర్పంచ్ చేతుల మీదుగా నగదు సాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒర్సు సైదులు, కురు యాదయ్య, ఆనగంటి నరేష్, ఏర్పుల నరసింహ, గంట్ల పుల్లారెడ్డి, ఏర్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** జెడి మల్లంపల్లి మండలం లోని రామచంద్రాపూర్ గ్రామంలో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్ అవ గాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రజలకు వివరించారు. ముఖ్యంగా రైతులు స్వయంగా ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు చేయరాదని సూచించారు. అలా చేయడం వల్ల ప్రాణాపాయం కలగవచ్చని హెచ్చరించారు. గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఎదురైన వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ,అప్రమత్తతతో ఉండడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రైతులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.